



www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక






Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 31 శుక్రవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 256
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## కొత్త మంత్రులు వీళ్ళే
# ఇదే ఫైనల్

- త్వరలో తెలంగాణ క్యాబినెట్ విస్తరణ..
- ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,వివేక్‌కు దాదాపుగా ఖరారైనట్లు ప్రచారం
- ప్రాంతాల వారీగా మంత్రుల ఎంపిక



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో సమావేశం కానున్నారు. సామాజిక సమతౌల్యం, ఎన్నికల ప్రతిజ్ఞలు, ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యం ఆధారంగా కొత్త మంత్రుల ఎంపిక జరగనుంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్‌లకు మంత్రి పదవులు దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. మొత్తం 18 మందికి చోటున్న మంత్రివర్గంలో ప్రస్తుతం ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు సైతం ప్రాతినిధ్యం కోరుతున్నారు.

**త్వరలో తెలంగాణ క్యాబినెట్ విస్తరణ**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎదురుచూస్తున్న క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త మంత్రుల జాబితాను ఖరారు చేసేందుకు ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీతో కీలక చర్చలు జరపనున్నారు. ఈ విస్తరణ ద్వారా పాలనా వ్యవహారాల్లో మరింత సమర్థతను తీసుకురావాలని, అలాగే పార్టీలో సమతూకాన్ని సాధించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**కొత్త మంత్రుల ఎంపికలో కీలక అంశాలు..**

కొత్త మంత్రుల ఎంపికలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. సామాజిక సమీకరణాలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఉమ్మడి

## నాలుగేళ్ల కనిష్ఠానికి
# జీడీపీ వృద్ధి రేటు

2

- చైనాతో పోలిస్తే మెరుగు
- దేశ జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదు
- అంతకుముందు 9.2 శాతం వృద్ధి రేటు
- చివరి త్రైమాసికంలో వృద్ధి రేటు 7.4 శాతం
- చైనా తొలి త్రైమాసికంలో 5.4 శాతం వృద్ధి





**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం కొంత మందగించింది. శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరమైన 2023-24లో నమోదైన 9.2 శాతం వృద్ధితో పోలిస్తే ఇది గణనీయమైన తగ్గుదల అని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉండవచ్చని ఎన్‌ఎస్‌ఓ తన రెండో ముందస్తు అంచనాల్లో పేర్కొంది. ప్రస్తుతం విడుదలైన గణాంకాలు ఆ అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. కొవిడ్ మహమ్మారి సంక్షోభం తదనంతరం ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకున్న తర్వాత, వృద్ధి రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇక, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి 2025) విషయానికొస్తే, జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదైంది. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నమోదైన 8.4 శాతం వృద్ధితో పోలిస్తే ఇది తక్కువేనని ఎన్‌ఎస్‌ఓ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, చైనా ఆర్థిక వ్యవస్థ 2025 మొదటి మూడు నెలల కాలంలో (జనవరి-మార్చి) 5.4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.

## ప్రతి ఇంటి నుంచి
# పారిశ్రామికవేత్త రావాలి

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఐఐ సదస్సులు
- సంపద సృష్టి జరగాలి..అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యం
- సంపద సృష్టి ద్వారానే ఆదాయం పెరుగుతుంది
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి



2


**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఐఐ సదస్సులు నిర్వహించానని, తాను మొదటి నుంచీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చాయని పేర్కొన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగుతుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధాని గా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు సీఎం చంద్రబాబు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని వెల్లడించారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని, విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని తెలిపారు సీఎం చంద్రబాబు.

ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. ఏడాదిలోనే ఏపీలో రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

## నేడే మిస్ వరల్డ్
# పోటీల ఫైనల్

- మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్‌కు సర్వం సిద్ధం
- నేడు హైటెక్స్‌లో ఫైనల్ వేడుకలు
- విజేతకు రూ.8.5 కోట్లు ప్రైజ్ మనీ
- మిస్ వరల్డ్ 2025 ప్రైజ్ మనీ



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

హైదరాబాద్ వేదికగా అంగరంగ వైభవంగా ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు తుదిదశకు చేరుకున్నాయి. కొన్ని గంటల వ్యవధిలోనే విజేత ఎవరో తెలనుంది. శనివారం నాడు అనగా మే 31న మిస్ వరల్డ్ పోటీల గ్రాండ్ ఫైనల్ నిర్వహించనున్నారు. దీని కోసంహైదరాబాద్ హైటెక్స్‌లో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫైనల్ నిర్వహణకు సర్వం సిద్ధం అయినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మిస్ వరల్డ్ విన్నర్ ప్రైజ్ మనీపై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఆ వివరాలు..మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు సుమారు 110కి పైగా దేశాల నుంచి సుందరీమణులు తరలి వచ్చారు. వీరిలో గ్రాండ్ ఫినాలేకు 40 మంది కంటెస్టెంట్లు ఎంపికయ్యారు. వీరిలో నుంచి ఒక్కరు మిస్ వరల్డ్ కిరీటం దక్కించుకోనున్నారు. విజేతకు మిస్ వరల్డ్ కిరీటంతో పాటుగా కళ్లు చెదిరే ప్రైజ్ మనీ కూడా లభిస్తుంది. విజేతకు 1 మిలియన్ డాలర్ అంటే మన కరెన్సీలో చెప్పాలంటే 8.5 కోట్ల రూపాయలు దక్కుతాయి. ఈ ప్రైజ్ మనీ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్, ప్రధాన స్పాన్సర్ల ద్వారా లభిస్తుంది. ఇక ఫైనల్ వేడుకను వీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా.. పలువురు సినీ,

# వాయుగండం!

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- వాయుగుండం మారిన అల్పపీడనం
- కోస్తా జిల్లాల్లో 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు
- ఈ ప్రాంతాల్లో కుండపోత వర్షాలు
- మత్స్యకారులు వేటకు వద్దని హెచ్చరికలు



2

**అమరావతి-నవభూమిబ్యూరో**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం మారింది.. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం మారింది.. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అలాగే దక్షిణ కోస్తాలో కొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. సముద్ర తీరం వెంట కోస్తా జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. పారాదీప్‌నకు తూర్పు ఈశాన్యంగా 190 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. శుక్రవారం కోస్తాంధ్రలోని శ్రీకాకుళం,

## ఏపీలో కొత్తగా
# 70 వేలకు పైగా పెన్షన్లు

- జూన్ 12న పంపిణీకి ముహూర్తం
- అనర్హుల్ని ఏరివేస్తున్నట్లు సర్కార్ ప్రకటన
- ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులకు పెన్షన్లు
- స్పౌజ్ పేరుతో కొత్త కేటగిరీ ఏర్పాటు
- పెన్షనర్ చనిపోతే భార్యకు పెన్షన్



2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత భారీ ఎత్తున పెన్షన్లను తొలగిస్తుందనే ఆరోపణలు వచ్చాయి. అయితే ప్రభుత్వం మాత్రం గతంలో పింఛన్ తీసుకుంటున్న లబ్దిదారుల్లో అనర్హుల్ని ఏరివేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో ఇప్పుడు కొత్త పెన్షన్ల పంపిణీ చేపడుతోంది. ఇందులో భాగంగా వచ్చే నెల నుంచి ఏకంగా 70 వేల మందికి పైగా కొత్తగా పెన్షన్ల పంపిణీకి సిద్ధమవుతోంది.

ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇప్పటికే ఇస్తున్న వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులతో పాటు స్పౌజ్ పేరుతో కొత్త కేటగిరీని ఏర్పాటు చేశారు. ఇప్పటికే పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ పెన్షన్ భార్యకు ఇచ్చేలా ఈ కొత్త కేటగిరీని ఏర్పాటు చేశారు. దీని కింద ఏకంగా 71380 మందికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం తొలిసారి నిర్ణయించింది. ఈ మేరకు వచ్చే నెల నుంచి వీరికి పెన్షన్ పంపిణీ చేయబోతున్నారు. అయితే జూన్ 1న కాకుండా జూన్ 12న వీరికి ఈ పింఛన్ మొత్తాలు అందిస్తారు.

జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన స్పౌజ్ కేటగిరీ కింద 71380 మందికి నాలుగు వేల రూపాయల చొప్పున పెన్షన్ అందించేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో

## బాణసంచా కర్మాగారంలో
# భారీ పేలుడు

- అర్ధరాత్రి దాటాక భారీ పేలుడు..కూలిన భవంతి
- ఘటనా స్థలంలోనే ఐదుగురి మృత్యువాత
- ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు



2

**చండీగఢ్-నవభూమిబ్యూరో:** బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగింది. పేలుడు ధాటికి రెండస్తుల బిల్డింగ్ కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వలస కూలీలు మరణించారు. సుమారు 30 మంది గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. పంజాబ్‌లోని శ్రీ ముక్తసర్ సాహిబ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సింగ్‌వాలా గ్రామ శివార్లలో ఉన్న క్రాకర్స్ తయారీ, ప్యాకేజింగ్ యూనిట్‌లో పేలుడు జరిగింది. పేలుడు తీవ్రత వల్ల రెండు అంతస్తుల భవనం కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వలస కూలీలు మరణించారు. సుమారు 30 మంది కూలీలు గాయపడ్డారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు. తార్సేమ్ సింగ్‌కు చెందిన బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగిందని లాంబి డీఎస్పీ జస్పాల్ సింగ్ తెలిపారు. పేలుడు వెనుక గల కారణం గురించి దర్యాప్తు

# ఆపరేషన్ సిందూర్ ఆగలేదు

- మన సైన్యం దాడులను చూసి యుద్ధం ఆపాలని వేడుకున్నారు
- ప్రతి ఉగ్రదాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుంది
- కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన



2

**కాన్పూర్-నవభూమిబ్యూరో**

భారత సైన్యం ధైర్యాన్ని చూసి పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపాలని వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మన సైన్యం ధైర్యసాహసాలకు మళ్లీ మళ్లీ సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు ప్రధాని. యూపీ కాన్పూర్ పర్యటన సందర్భంగా మోదీ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన శుభం ద్వివేది భార్య ఐశాన్యను ప్రధాని మోదీ కలిశారు. ఆమె కళ్లలో కన్నీటిని చూసి ప్రధాని కూడా భావోద్వేగానికి గురయ్యారు. ఆ తర్వాత అక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

**హెచ్చరించిన ప్రధాని మోదీ..**

పాకిస్థాన్ లోపల వందల మైళ్ల దూరంలో ఉన్న ఉగ్రవాదుల స్థావరాలను మన సైన్యం నాశనం చేశాయని ప్రధాని మోదీ అన్నారు. మన సైన్యం దాడులను చూసి చివరకు పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ ఈ ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రతి ఉగ్రదాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుందని ప్రధాని మోదీ 3 కీలక అంశాలను ప్రకటించారు. ఉగ్రవాదం విషయంలో సమాధానం ఇచ్చే సమయం, పద్ధతి, షరతులను మన సైన్యమే స్వయంగా నిర్ణయిస్తుందన్నారు. భారతదేశం ఇకపై అణు బాంబు బెదిరింపులకు భయపడదన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిని భారత్ ఒకే దృష్టితో చూస్తుందని, ఇకపై పాకిస్థాన్ ఆట ఎక్కువ కాలం కొనసాగదన్నారు.

ప్రధాని మోదీ ఇంకా మాట్లాడుతూ.. ఈ అభివృద్ధి

## ఏపీలోనూ సినిమా
# అవార్డులు ప్రకటించాలి

- మురళీ మోహన్ కీలక వ్యాఖ్యలు
- ఒక ఏడాది తెలంగాణ, మరో సంవత్సరం
- ఏపీ ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించాలి
- 2 రాష్ట్రాలు దీనిపై అవగాహనకు రావాలి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

గద్దర్ అవార్డ్స్ మీడియా సమావేశంలో జ్యూరీ సభ్యులు మురళీమోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలోనూ సినీ అవార్డులను ప్రకటించాలని అన్నారు. ఒక ఏడాది తెలంగాణ, మరో సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించాలని సూచించారు.

రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ళ తర్వాత తెలంగాణ ప్రభుత్వం సినీ అవార్డులను ప్రకటించింది. అప్పటి నంది అవార్డులను.. ఇప్పుడు గద్దర్ అవార్డు పేరిట అందజేశారు. ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేసి అవార్డు విజేతలను వెల్లడించారు. ఈ సందర్భంగా అవార్డు కమిటీ ఛైర్మన్ మురళీ మోహన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలోనూ సినీ అవార్డులను ప్రకటించాలని అన్నారు.

అయితే ఒకే తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం బాగుండదు. అలాగే తెలంగాణలో ఈ సినిమాకు, ఆంధ్రలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుందని అన్నారు. దీనిపై 2 రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అవగాహనకు రావాలని తెలిపారు. ఒక ఏడాది తెలంగాణ, మరో సంవత్సరం ఏపీప్రభుత్వం పురస్కారాలు ప్రకటించాలని సూచించారు. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు కావాలి.. ఒక రాష్ట్రం ఎక్కువ, మరో రాష్ట్రం తక్కువ కాదని స్పష్టం చేశారు. తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్నాయి.. మనకం టే ముందు విదేశీ ప్రేక్షకులే ముందు చూస్తున్నారు అని అన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శనివారం 31 । మే । 2025



## తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను.. కన్నడ భాష వివాదంపై కమల్ హాసన్



తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలనే డిమాండ్లు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కమల్ హాసన్ స్పందించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. తప్పు చేసి ఉంటేనే క్షమాపణలు చెప్తానని స్పష్టం చేశారు. 'నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు' అంటూ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..?..కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు.

## ఉగ్రవాదంపై పోరు

ప్రపంచంలో ఉగ్రవాదం బారినపడిన ప్రప్రథమ దేశాలలో భారత్ ఒకటి. ఉగ్రవాదం అంటే ఏమిటో ప్రపంచ ప్రజలకు తెలియని కాలంలో భారతదేశం ఆ రక్కసి దాడులకు గురయింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో అమెరికా ఎత్తుడుబిడ్డగా ఉన్న పాకిస్థాన్ ప్రేరేపించిన ఉగ్ర హింసాకాండకు వ్యతిరేకంగా విశాల భారతావని ఏకత్రాటిపై నిలబడి సమర్థంగా పోరాడింది. గతంతో పోల్చితే ఇప్పుడు ఉగ్రవాద ఘాతుకాలు చాల వరకు తగ్గిపోయాయి. అయితే కశ్మీర్ లోయలో తరచు జరుగుతోన్న పాకిస్థాన్ ప్రేరేపిత రక్తపాతాన్ని ముక్త కంఠంతో ఖండించే విషయంలో ఇప్పటికీ ప్రపంచ దేశాలు ఆశించిన విధంగా స్పందించడం లేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత విదేశాంగ విధానంలో తనదైన ఒక విశిష్ట శైలిని నెలకొల్పారు. పహల్గాం అమానుష మారణకాండను ఖండిస్తూ దానికి బాధ్యులను హెచ్చరింపజేయడంలో ప్రపంచ దేశాల మద్దతును ప్రధాని మోదీ సమీకరించలేకపోయారు. ఇరుగు పొరుగు నేపాల్, భూటన్ మొదలు అమెరికా దాకా ఎన్నో దేశాలు పహల్గాం ఉగ్రదాడిని ఖండించాయి. అయితే పాకిస్థాన్‌ను ఒక్క పల్లెత్తు మాట అనలేదు! ఇది భారత ప్రభుత్వాన్ని, ప్రజలను విస్మయానికి గురి చేసింది. భారత సైనిక అవసరాలకు దన్నుగా ఉన్న రష్యా సైతం ఇరు దేశాలు సంయమనం పాటించాలని మాత్రమే విజ్ఞప్తి చేయడం గమనార్హం. 'తన స్నేహితుడు' అని ప్రధాని మోదీ సగర్వంగా చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్థాన్‌ను పల్లెత్తు మాట అనలేదు. అనకపోగా, ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసే పాకిస్థాన్‌ను మహోన్నత భారత్‌తో పోల్చి భారతీయులను అవమానపరిచారు. అంతర్జాతీయంగా భారత ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత దశాబ్ద కాలంగా నిర్మాణాత్మక పాత్ర వహిస్తున్నారు, సందేహం లేదు. సంప్రదాయ దౌత్య నియమాలకు అదనంగా మోదీ తన వ్యక్తిగత శ్రద్ధాసక్తులతో విదేశాంగ విధాన దిశ, దశలను మార్చారు. తరుచు విదేశీ పర్యటనలు చేయడమే కాకుండా, ప్రపంచ శిఖరాగ్ర సదస్సుల సందర్భంగా చొరవ తీసుకుని ప్రభావశీలురు అయిన ప్రపంచ దేశాల అధినేతలతో చనువుగా మాట్లాడే తీరు, వ్యంగ్యోక్తులు విసిరే వైనం అమిత ఆసక్తికరంగా ఉంటుంది. అటువంటి చనువు, చొరవ జవహర్‌లాల్ నెహ్రూ సైతం ఎప్పుడూ తీసుకోలేదు. వృత్తిరీత్యా దౌత్యవేత్త అయిన విదేశాంగ మంత్రి జైశంకర్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ అయిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అనుభవం మోదీకి అదనంగా కలిసి వస్తున్న విశేష సానుకూల అంశం. మరి మోదీ విదేశీ పర్యటనలు, ప్రపంచ నేతలతో ఆయన వ్యక్తిగత మైత్రి పహల్గాం మారణకాండ అనంతరం ఎంత వరకు దేశానికి ఉపకరించాయి? ఇది ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్న. సమస్త దౌత్య మర్యాదలను పక్కనపెట్టి 2019లో అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలలో ట్రంప్‌కు మద్దతుగా మోదీ ప్రచారం చేశారు.

అయినా ట్రంప్ నోట సైతం పాకిస్థాన్ పట్ల ప్రశంసలు వినపడడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? ప్రధాని మోదీ ప్రతిష్ఠ భారత విదేశాంగ విధానానికి ప్రామాణికమైతే, ప్రస్తుతం గల్ఫ్‌తో సహా వివిధ దేశాలకు అఖిలపక్ష ఎంపీ బృందాల పర్యటన అవశ్యకత ఎందుకు? ఇది సహజంగా స్ఫురించే ప్రశ్న. ప్రస్తుతం భారత పార్లమెంటేరియన్లు పర్యటిస్తున్న దేశాల రాయబార కార్యాలయాలన్నీ న్యూఢిల్లీలో ఉన్నాయి. అనుభవజ్ఞుడయిన విదేశాంగ మంత్రి రాయబారులకు ఇచ్చే విపుల వివరణల కంటే ఎక్కువగా, యువ పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయులు, హరీష్ బాలయోగిలతో కూడిన ఎంపీ బృందాలు విదేశీగడ్డపై విదేశీనేతలకు వివరించగలుగుతాయా? అందునా భద్రతా మండలి సభ్య దేశాలు, కీలక మిత్ర, ముస్లిం దేశాలకు భారతీయ పార్లమెంటేరియన్ల బృందాలను పంపించడం వల్ల భారత%-%-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాలలోని కశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేయడానికి పరోక్షంగా దోహదపడదూ? ఇది ఉపేక్షించదగని వాస్తవం. అందునా ఏరికోరి ముస్లిం రాజకీయ నాయకులను గల్ఫ్ దేశాలకు పంపించడం విడ్డూరంగా ఉంది. అంతర్గతంగా భిన్నాభిప్రాయాలు ఉన్నా భారతీయ సమాజం దేశ సార్వభౌమత్వాన్ని సంరక్షించుకోవడంలో సమైక్యంగా ఉన్నది, ఎప్పటికీ సమైక్యంగా ఉంటుంది. ఈ తిరుగులేని వాస్తవాన్ని ప్రపంచం ముందు రుజువు చేసుకోవల్సిన అవసరం లేదు. పాకిస్థాన్‌కు చైనా, టర్కీ, అజర్ బైజాన్ అండగా నిలిచాయి. మరి చైనాను మినహాయించి, మిగతా రెండు దేశాల ఉత్పత్తులు, సేవలను బహిష్కరించాలని కొందరు పిలుపునివ్వడాన్ని ఏ విధంగా అర్థంచేసుకోవాలి? అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ పాకిస్థాన్‌కు బిలియన్ డాలర్ల రుణాన్ని ఇవ్వడాన్ని దౌత్య పలుకుబడితో అడ్డుకోలేకపోయిన మనం ఒక మిఠాయి %-% మైసూర్ పాక్%-% పేరును మార్చుకుని మురిసిపోతున్నాం! మోదీ తన మిత్రుడని భావించే ట్రంప్, కశ్మీర్‌పై భారత్ సైనిక చర్య గురించి మాట్లాడిన తీరు భారతీయులకు అవమానకరం. ఒక్కసారి కాదు, వివిధ సందర్భాలలో ఆయన అదే బాణీని పునరుద్ఘాటించారు. ట్రంప్ ప్రకటనపై భారత ఖండనను అంతర్జాతీయ సమాజం పట్టించుకోనేలేదు. అంతర్జాతీయ మీడియాలో భారత్ వాదం వినిపించకపోవడమే అందుకు నిదర్శనం. భారతదేశం తన విదేశాంగ విధానాన్ని నిష్పాక్షికంగా సమీక్షించుకోవల్సిన సందర్భమిది.

# యుద్ధం ముగిసిన తర్వాత మారుతున్న రాజకీయాలు




దేశ రాజధానిలో వాతావరణం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదు. విపరీతంగా ఉక్కబోస్తున్న సమయంలో వర్షాలు ముంచెత్తుతున్న కాలమిది. ప్రస్తుతం రాజకీయ వాతావరణం కూడా ఇదే విధంగా ఒక సంధి దశలో ఉన్నట్లు కనపడుతోంది. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీతో సహా దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమ దారిని వెతుక్కునే క్రమంలో ఉన్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా పరివర్తనం చెందకుండా, ప్రజల ఆలోచనలను పసిగట్టకుండా మార్పులను ప్రతిఘటించేవారు క్రమంగా పలుకుబడిని, ప్రభావాన్ని కోల్పోతారని చాణక్యుడుతో సహా పలువురు చరిత్రకారులు అనేక సందర్భాల్లో చెప్పారు. ఇప్పుడు రాజకీయ పార్టీలు, నేతలు తమను తాము మార్చుకునే క్రమంలోనో, మార్పుకు సిద్ధమవుతున్న క్రమంలోనే ఉన్నట్లనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉండగా భారతీయ జనతా పార్టీకి మరో బ్రాండ్ అంబాసిడర్ అవసరం లేదు. బీజేపీకి బలం, ఆత్మస్థైర్యం ఆయనే. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌పై యుద్ధం ప్రకటించిన నరేంద్రమోదీ, ఈ యుద్ధం నాలుగు రోజుల్లోనే ముగిసిన తర్వాత దాని గురించి ప్రచారం చేసే బాధ్యత పూర్తిగా తన భుజస్కంధాలపై వేసుకున్నారు. తిరంగా యాత్ర వంటి కార్యక్రమాలతో పార్టీని ప్రజల్లోకి వెళ్లమని ఆదేశించినా, నీతీ ఆయోగ్, ఎన్డీఏ వంటి సమావేశాల్లో కూడా ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించేలా నరేంద్రమోదీ మాట్లాడినప్పుడే దానికి బహుళ ప్రచారం లభిస్తోంది. ఎందుకంటే పాక్‌పై యుద్ధం ప్రారంభించేందుకు, దాన్ని ముగించేందుకు కర్త, కర్మ, క్రియ నరేంద్రమోదీయే. యుద్ధం ముగిసిన తర్వాత ఆయన స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించారు. ఈ నెలలో బిహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, సిక్కిం, మధ్యప్రదేశ్‌లో పర్యటించనున్నారు.

యుద్ధం ప్రారంభించడంపై, ముగించిన తీరుపై ప్రశ్నల వర్షానికి ఆస్కారం లేకుండా ఆయన ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ కార్గిల్, పుల్వామా అనంతర పరిణామాలు దేశ రాజకీయాలను నిర్దేశించినట్లే పహల్గామ్ అనంతర పరిణామాలు దేశ రాజకీయాలను నిర్దేశిస్తాయా? అన్న చర్చ సాగుతోంది. 1999 ఏప్రిల్ 17న వాజపేయి ప్రభుత్వం కేవలం ఒకే ఒక్క ఓటుతో అధికారం కోల్పోయింది. కాని 1999 జూలైలో కార్గిల్‌లో చొరబాటు జరిగినప్పుడు భారతీయ సైన్యం పాకిస్థాన్‌కు బలంగా గుణపాఠం చెప్పిన తర్వాత సెప్టెంబర్ %-% అక్టోబర్‌లో జరిగిన ఎన్నికల్లో 20 పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ప్రభంజనం వీచింది. 303 స్థానాలతో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏలో 29 సీట్లతో తెలుగుదేశం కీలక భాగస్వామ్యంగా నిలిచింది.

కాని యుద్ధం వల్ల వచ్చిన ఊపు పెద్దగా నిలవలేదు. 1999లో బీజేపీకి లభించిన 182 సీట్లు 138కి పడిపోయాయి. మెజారిటీ కేంద్ర మంత్రులు ఓడిపోయారు. ఆ తర్వాత పదేళ్ల పాటు యూపీఏ ప్రభుత్వం అధికారంలో కొనసాగింది. యూపీఏ ప్రభుత్వాన్ని గద్దె దించి పదేళ్ల పాటు అధికారంలో కొనసాగిన నరేంద్రమోదీ గత ఎన్నికల్లో 240 సీట్లు సాధించినప్పటికీ తన ప్రభావం కోల్పోలేదు. కాంగ్రెస్ 99 సీట్లకే పరిమితం కావడంతో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు మోదీకి పూర్తి మద్దతు ప్రకటించాయి. తన సారథ్యంలో బీజేపీ తక్కువ సీట్లు లభించాయని తెలిసినప్పటికీ గడచిన ఏడాదిగా మోదీ తన ఆకర్షణ, ఆదరణ తగ్గకుండా చూసుకుంటున్నారు. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం ఆయన విలువను మరింత పెంచింది. తన స్వభావానికి భిన్నంగా మిత్రపక్షాలను సంతోషపెట్టే ప్రయత్నం చేయడంలోనూ, పార్టీలో అసంతృప్తి స్వరాలు తలెత్తకుండా చూడడంలోనూ ఆయన విజయం సాధించారు. అదే సమయంలో కులగణన వంటి అంశాలపై పట్టువిడుపులతో వ్యవహరించారు. తమిళనాడులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడినే తొలగించి అన్నాడీఎంకేకు స్నేహహస్తం చాచారు. నిజానికి వాజపేయి హయాంలో జరిగినట్లు పాకిస్థాన్‌తో యుద్ధం మరికొన్ని రోజులు జరిగి ఉంటే మోదీ ప్రభంజనానికి తిరుగు ఉండేది కాదు. కాని అణుయుద్ధానికి దారితీసే ప్రమాదం ఏర్పడడం, విదేశీ శక్తులు జోక్యం చేసుకోవడం ఈ యుద్ధ విరమణ జరగడం ప్రజల్లో తీవ్ర చర్చలకు దారి తీసింది. నరేంద్రమోదీ దాదాపు 90 విదేశీ పర్యటనలు చేసినా, పదిసార్లకు పైగా అమెరికా వెళ్లి వచ్చినా పాకిస్థాన్‌ను ఉగ్రవాదం విషయంలో ఏకాకి చేయలేకపోవడం, కొన్ని దేశాలు పాక్‌కు మద్దతునీయడం చాలా మందికి ఆశాభంగం కలిగించింది. పాకిస్తాన్ మరోసారి చిన్న ఉగ్రవాద చర్యకు పాల్పడినా తేరుకోలేనంత బుద్ధి చెబుతాం అని భారత నేతలు అంటున్నారు. కాని అంతర్జాతీయంగా భారత్‌కు మద్దతు రానంతవరకూ, పాకిస్థాన్‌ను ఏకాకి చేయనంతవరకూ భారతదేశం ఆ దేశానికి గట్టిగా బుద్ధి చెబుతుందా లేదా అన్న సందేహాలు కలుగుతూనే ఉంటాయి. అయినప్పటికీ మోదీకి ఇప్పట్లో పార్టీలో, ఎన్డీఏ తిరుగుండదని మోదీ శకం ఇప్పట్లో ముగిసే అవకాశాలు లేవని ఆయన అభిమానులు భావిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం మోదీ స్థానంలో అంతటి బలమైన ప్రత్యామ్నాయ నాయకుడు లభించగలడా అన్న సందేహాలు వారిలో నెలకొనడమే. అయినా ప్రజల మనోభావాలను తమకు అనుకూలంగా తిప్పుకోవడం, ప్రతిపక్షాల దాడిని ఎదుర్కోవడం మాత్రమే కాక, బీజేపీ కొన్ని అంతర్గత సమస్యల్ని కూడా పరిష్కరించుకోవల్సిన పరిస్థితిలో ఉన్నది. గత ఆరునెలలుగా మోదీ, అమిత్ షాలు బీజేపీ జాతీయ అధ్యక్షుడి స్థానంలో తమకు అనుకూలమైన నేతను నియమించలేకపోతున్నారు. కొన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకం కూడా పెండింగ్‌లో పడిపోయింది. దేశంలో హిందూత్వ ప్రాబల్యం పూర్తిగా పెరిగింది కనుక ఒకే వ్యక్తి ఆధారిత నాయకత్వం కాకుండా సంస్థాగతంగా పార్టీ బలోపేతం కావడం అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. విజయదశమి నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రోజురోజుకూ విస్తరిస్తోంది. భారతదేశం ఇప్పటికే హిందూ రాష్ట్రమని ఇటీవల ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ ఆర్గనైజర్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. వ్యక్తి ప్రాధాన్యత తగ్గి విలువల ప్రాధాన్యత పెరగాలని చెప్పిన భాగవత్ బీజేపీని మరింత బలమైన సైద్ధాంతిక పార్టీగా మార్చాలని భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్, బీజేపీల అంతర్గత సంబంధాల తీరుతెన్నులపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈ విషయం అలా ఉంటే బిహార్, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో పార్టీకి విజయం సాధించిపెట్టడమే కాదు, దక్షిణాదిన విస్తరించడం, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడం నరేంద్ర మోదీ ముందున్న కర్తవ్యం. మూడో టర్మ్‌లో తనకు తిరుగులేకుండా చేసేందుకు మోదీ శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తూనే ఉన్నారు. రానున్న కొద్ది నెలల్లో మోదీ తన సమస్యలను ఎలా అధిగమించగలరన్నది తేలుతుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా పుంజుకుంటున్నదని చెప్పేందుకు ఎలాంటి రుజువులు కనిపించడం లేదు. తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో పార్టీ అంతర్గత సమస్యలతో సతమతమవుతోంది. అనేక నిర్ణయాలు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి. ఢిల్లీ వస్తున్న నేతలకు సరైన సమాధానం చెప్పగల నేతలు కనపడడం లేదు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ నాలుగోసారి పరాజయం చెందకుండా 2029 నాటికి బలమైన పార్టీగా మారుతుందా లేదా అన్న విషయంలో పార్టీ నేతల్లోనే చర్చ జరుగుతోంది. దేశ వ్యాప్తంగా 21.2 శాతం ఓటు ఉన్న కాంగ్రెస్‌ను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. కాని మోదీని ఎదుర్కొనగల బలమైన నాయకత్వం, సాహసోపేతమైన సైద్ధాంతిక ఎజెండాతో పాటు విశ్వసనీయమైన జాతీయ సంకీర్ణాన్ని ఏర్పాటు చేయగల శక్తి కాంగ్రెస్ సమకూర్చుకోగలగాలి. అధికార వికేంద్రీకరణ, జిల్లా స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయడం అవసరం. సామాజికన్యాయమే ఎజెండాగా ప్రకటిస్తూ కాంగ్రెస్‌ను బలహీన వర్గాల పార్టీగా ప్రజలు అక్కున చేర్చుకోవాలని రాహుల్ భావిస్తున్నారు. కాని బీజేపీ శక్తిమంతమైన జాతీయవాదానికి వ్యతిరేకంగా ప్రజలు స్వీకరించే ఒక సైద్ధాంతిక భావనను ఏర్పర్చడంలో కాంగ్రెస్ ఇంకా విజయవంతం కాలేకపోతున్నది. రాహుల్ భారత్ జోడో యాత్ర, వివిధ రాష్ట్రాల్లో పర్యటనలు పార్టీని ఉనికిలో ఉండేలా చేస్తున్నాయి కాని ఒక సంస్థగా పార్టీ ప్రజల్లో పుంజుకోవాల్సిన మరింత క్రియాశీలక నాయకత్వం కాంగ్రెస్‌కు అవసరం. ప్రాంతీయ పార్టీలు కూడా పరిణామ క్రమంలోనే ఉన్నాయని చెప్పక తప్పదు. సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్ మొదలైన కీలక పార్టీలు తమను తాము బీజేపీ నుంచి రక్షించుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నాయి. తమిళనాడులో డీఎంకే తిరిగి అధికారంలోకి రావడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ నిలదొక్కుకునేందుకు యత్నిస్తుండగా బీఆర్ఎస్ అంతర్గత కలహాల్లో కూరుకుపోయింది. కురువృద్ధ నేత కేసిఆర్ పార్టీపై పట్టు కోల్పోయినట్లు కనిపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తనకు లభించిన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేయడంలో విజయవంతం అయిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు తాను, తన పార్టీ మనుగడ కాపాడుకోలేని ప్రమాదంలో ఉన్నారు. 43 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీని గద్దెదించి దేశంలో ప్రత్యామ్నాయ పాలనకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం కూడా భావి మార్పులకు సిద్ధమవుతోందని మహానాడు జరుగుతున్న తీరుతో అర్థమవుతోంది. దేశంలో గత నాలుగు దశాబ్దాల్లో జరిగిన అనేక కీలక రాజకీయ పరిణామాల్లో భాగస్వామి అయిన చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన, పరిమితమైన లక్ష్యాలను పెట్టుకుని చరిత్రలో నిలిచిపోవాలన్న ధ్యేయంతో అడుగులు వేస్తున్నారు. 1989లో ఎన్టీఆర్ హయాంలో నేషనల్ ఫ్రంట్‌లోనూ, 1998లో చంద్రబాబు హయాంలో వాజపేయి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం నేడు మోదీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడమే ఆ పార్టీ కీలక ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. తెలుగుదేశం చారిత్రక పయనం ప్రాంతీయ పార్టీలు అవలంబించాల్సిన తీరుకు గుణపాఠం అని వేరే చెప్పనక్కర్లేదు.

# కవిత వ్యవహారం బీఆర్ఎస్‌లో సంచలనం



కవిత వ్యవహారం బీఆర్ఎస్ లో సంచలనంగా మారింది. పార్టీలో పరిణామాల పై కవిత చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. కవిత విషయంలో సన్నిహిత నేతల తో కేసీఆర్ మంత్రాంగం చేసారు. కవిత పరోక్షంగా కేటీఆర్, సంతోష్, హరీష్ ను టార్గెట్ చేస్తున్నట్లు తాజా వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. ఈ సమయంలోనే కేటీఆర్ వ్యూహాత్మకంగానే విదేశాలకు వెళ్లారు. కవిత కామెంట్స్ పైన ఎవరూ స్పందించవద్దని పార్టీ స్పష్టం చేసింది. ఇదే సమయంలో కేసీఆర్ అనూహ్య నిర్ణయాలకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ మంత్రాంగం కవిత లేఖ తరువాత కేసీఆర్ ఆగ్రహంతో ఉన్నట్లు తాజా వ్యాఖ్యల ద్వారా స్పష్టం అవుతోంది. తదుపరి చర్యలు కేటీఆర్ – కవిత పార్టీలో క్రియాశీలకంగా.. ఇద్దరు అంత సన్నిహితంగా కొనసాగుతున్న సమయంలో ఈ వివాదం ఎక్కడ మొదలైందనే అంశం పైన భిన్న వాదనలు ఉన్నాయి. కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నాయనే అభిప్రాయం కలుగుతోంది. కేసీఆర్ పైన గౌరవం చూపిస్తూ నే.. కవిత తాను చెప్పదలచుకున్నది చెబుతున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రయత్నాలు జరిగాయంటూ కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీకి భారీ నష్టం చేస్తాయనే అభిప్రాయంతో పలువురు నేతలు ఉన్నారు. కేసీఆర్ సైతం ఈ వ్యాఖ్యల పైన ఆగ్రహంతో ఉన్నట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. కవిత చిట్ చాట్ లో చేసే వ్యాఖ్యల కు నోటీసులు ఇచ్చే అవకాశం ఉండదనేది మరో వాదన. అయితే, కవిత విషయంలో కేసీఆర్ వేచి చూసే ధోరణితో ఉన్నారు. సమయం చూసి తన నిర్ణయం వెలువరించేందుకు కసరత్తు చేస్తున్నారు. బంగాళాఖాతంలో వాయుగుండం – ఈ జిల్లాల్లో కుండపోత వర్షాలు..!! పార్టీ పదవుల్లో మార్పులు కవిత వ్యవహారం పైన కేసీఆర్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కవిత – కేటీఆర్ వివాదం పార్టీకి సమస్యగా మారకూడదని కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా పార్టీలో ప్రస్తుతం ఉన్న పదవుల్లో కీలక మార్పులు చేసే విధంగా ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమా రం. కేటీఆర్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగింపు అంశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటార ది కీలకంగా మారుతోంది. హరీష్ రావుకు ప్రమోషన్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, కవిత వివాదం వేళ త్వరపడి నిర్ణయాలు తీసుకుంటే.. ప్రతికూల సంకేతాలు వెళ్తాయనేది పార్టీ ముఖ్య నేతల అభిప్రాయం. దీంతో, వచ్చే వారం కేసీఆర్ తన కుమార్తె కవిత వివాదం.. పార్టీలో మార్పుల పైన కీలక నిర్ణయం వెలువరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

తనకు సొంత ఎజెండా అంటూ ఏమిలేదని, పార్టీని కాపాడుకోవాలనేదే తన తపన అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయొద్దనేది తన వాదన అని కవిత అన్నారు. మంచిర్యాలలో ఆమె చిట్‌చాట్ గా మాట్లాడారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న ఏ పార్టీ బాగుపడలేదని ఆమె అభిప్రాయపడ్డారు. తను జైల్లో ఉన్న సమయంలోనే బీజేపీలో బీఆర్ఎస్‌ను కలుపుతామని చెప్పారని కవిత అన్నారు. కాగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనాన్ని తను ఒప్పుకోనని కవిత స్పష్టం చేశారు.

తను తన తండ్రి కేసీఆర్‌ను కలవాలని, ఆయనకు ఈ విషయాలు చెప్పాలని ప్రయత్నం చేశానన్న కవిత.. తండ్రిని కలిసే అవకాశం వచ్చింది కానీ కలవలేకపోయానన్నారు. ఇక పార్టీ విషయాలను తన తండ్రి పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు లేఖ వివరించడంలో తప్పులేదని మరోసారి స్పష్టం చేశారు. అలాంటిది తన లేటర్ బయటకు తెచ్చినవారిని పట్టుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కాగా కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్‌కు ఇటీవల రాసిన లేఖ సంచలనంగా మారింది. పార్టీ పరిస్థితితో పాటు పార్టీ విలీనం, కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఆమె లేఖ రాశారు. అయితే అది బయటకు రావడంతో పార్టీలో దుమారం రేగింది. తన లేఖను బయటకు తెచ్చిందేవరో చెప్పాలంటూ ఆమె పార్టీ నాయకులను డిమాండ్ చేశారు. మరోవైపు పార్టీని బీజేపీలో కలపడానికి ప్రయత్నాలు జరిగాయన్న ఆమె దానికి ఒప్పుకోనని స్పష్టం చేశారు. అంతర్గత విషయాలపై లేఖ రాస్తే ఎందుకు బయటపెట్టారని కవిత ప్రశ్నించారు. తాను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారు? అని నిలదీశారు. బీఆర్ఎస్‌లో నాకు ఒకే నాయకుడు కేసీఆర్.. నాకు ఇంకెవరూ నాయకులు లేరని స్పష్టం చేశారు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని తాను అంగీకరించనని కీలక వ్యాఖ్యలు చేశారు.



## ఆత్మజ్ఞానమే శ్రేష్టమైన విద్య

భక్తి

నేను మీకొక సరళమైన విషయం చెప్పాలనుకుంటున్నాను. ఎంతోమంది ఎన్నో రకాలైన కథలు వినిపిస్తారు. ఎక్కడో జరిగిన సంగతుల గురించి చెబుతారు. కానీ మీ గురించి, మీ జీవితం గురించి చెప్పాలని అనుకుంటున్నాను. ఎందుకంటే... మీ జీవితంలో మీరే ప్రముఖమైన వ్యక్తి. చాలామంది భగవంతుడు ముఖ్యమైనవాడని భావిస్తారు. కానీ మీకు భగవంతుడు అవసరమని అనిపించినప్పుడు మాత్రమే ఆయన ముఖ్యుడవుతాడు. ఆయన గురించి మీరు తెలుసుకోకూడదనుకుంటే... మీ ప్రపంచంలో ఆయనకు ఏమాత్రం ప్రాధాన్యత ఉండదు.

తెలుసుకోవాల్సింది అదే...


మిమ్మల్ని మీరు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రఖ్యాత గ్రీకు తత్త్వవేత్త సోక్రటీస్ తన బోధలలో 'నిన్ను నీవు తెలుసుకో, అర్థం చేసుకో' అనేవాడు. ఇదే విషయాన్ని కబీర్‌దాస్ కూడా చెప్పాడు. 'ఆత్మజ్ఞానం' అంటేనే నిన్ను నువ్వు తెలుసుకోవడం. మనం ప్రతిదాన్నీ తెలుసుకోవాలనుకుంటాం. 'ఇదేమిటి, అదేమిటి, అతనెవరు, ఏం చేస్తూ ఉంటాడు'?... ఇలా ప్రతి దాని గురించి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తాం. కానీ మనిషి తను ఎవరో తెలుసుకోవడం కోసం ఎన్నడూ తనవైపు తిరిగి చూసుకోడు. మానవులమైన మనకు సంబంధించి ప్రధానమైన అంశాలు రెండు ఉన్నాయి. ఒకటి మనం జన్మించడం. జన్మించాం కాబట్టే మనం ఇక్కడ ఉన్నాం. రెండోది... మనం జన్మించాం కాబట్టి ఏదో ఒక రోజు ఈ లోకాన్ని వదిలిపోవడం కూడా తప్పనిసరిగా జరుగుతుంది. కానీ ఈ రెండో మాట చాలామందికి నచ్చదు. అలా జరగకుండా ఉండాలని ఎంతోమంది అనేక రకాల పాట్లు పడుతూ ఉంటారు. పరిగెడతారు, వ్యాయామం చేస్తారు, పద్ధతిగా తింటారు, బరువు పెరగకుండా చూసుకుంటారు. ఎందుకంటే మనమనందరం ఎప్పటికీ బ్రతికే ఉండాలని కోరుకుంటాం. ఏదో ఒక రోజు అంతమైపోతామనేది ఆలోచించాలని కూడా అనుకోం.

ఆ ఆనందం మీ సొంతం

సరే... ఇంతకు మీరెవరు? ఏఏ పదార్థాలతో మీరు తయారయ్యారో తెలుసా? ఆక్సిజన్, హైడ్రోజన్, కార్బన్, కాల్షియం, నైట్రోజన్, ఫాస్ఫరస్... ఈ మూలకాలతో మీరు తయారయ్యారు. మీలో ఉన్నదానిలో డెబ్భై శాతం నీరే. ఈ నీరు నడుస్తుంది, మాట్లాడుతుంది... ఇది అద్భుతం కాదా? కానీ దీన్ని మీరు అద్భుతంగా భావించరు. ఈ భూమండలంలో కూడా డెబ్భై శాతం నీరు. మీరు కూడా డెబ్భై శాతం నీరే! బయట జరుగుతున్న వాటిని చూసి ఆశ్చర్యపోవడం మీ నైజం. కానీ మీలోపల జరుగుతున్న వాటిని చూసి ఆశ్చర్యపోవాలని నేను చెబుతున్నాను. ఏ పదార్థాలతో మీరు తయారయ్యారో... బయట ఉన్నవన్నీ కూడా ఆ పదార్థాలతోనే తయారయ్యాయని గ్రహించండి. మీ లోపలికి వస్తూ పోతున్న శ్వాస మీ సొంతం. అందులో దాగి ఉన్న ఆనందం కూడా మీ సొంతమే. అందువల్ల మిమ్మల్ని మీరు తెలుసుకోకుండా మిగిలినవన్నీ తెలుసుకున్నా, తెలుసుకోకపోయినా ఎటువంటి తేడా ఉండదు. మిమ్మల్ని మీరు తెలుసుకోవాలనే ఆరాటం మీకు కలగనంతవరకు జీవితం అసంపూర్ణంగా మిగిలిపోతుంది. జీవితాన్ని కొనసాగించడానికి మీకు ఈ సమయం లభించింది. అసలైన ఆనందంతో మీ జీవితాన్ని పరిపూర్ణం చేసుకోగలిగితే... తద్వారా కలిగే ఆనందాన్ని మీరు మాత్రమే ఆస్వాదించగలరు. మీలో ఉన్న, మీ హృదయంలో ఉన్న దైవాన్ని తెలుసుకొని, స్వయంగా అనుభూతి చెందితే... సమస్తం మీరు తెలుసుకున్నట్టేనని వేదాలు, శాస్త్రాలు చెబుతున్నాయి. ఆత్మజ్ఞాన విద్యే అన్ని విద్యల్లో శ్రేష్టమైన విద్య. కాబట్టి తనను తాను తెలుసుకున్న వ్యక్తికి మాత్రమే తాను ఇక్కడ ఎందుకు జీవిస్తున్నదీ తెలుస్తుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
శనివారం
31 । మే । 2025





## ఆ వీడియో డిలీట్ చేయండి.. జర్నలిస్టుకు సుప్రీం ఆదేశం




న్యూఢిల్లీ-నవభూమి:యూట్యూబర్, జర్నలిస్టు అజయ్ శుక్లాపై సుమోటో కేసు నమోదుకు సుప్రీంకోర్టు(%ాబజూతీవఎవ ఎశీబతీ%) ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాదిపై ఇటీవల శుక్లా తన యూట్యూబ్ ఛానల్‌లో వివాదాస్పద వీడియోను పోస్టు చేశారు. సీనియర్ జడ్జిని కించపరిచే విధంగా ఉన్న ఆ వీడియోను డిలీట్ చేయాలని సుప్రీం ఆదేశించింది. సీజే బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాషి, ఏఎస్ చందూర్‌కర్ ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఇలాంటి కాంటెంట్‌ను మళ్లీ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయరాదు అని కోర్టు ఆదేశించింది.వరప్రద మీడియాకు ఎడిటర్ అయిన శుక్లాకు నోటీసులు కూడా ఇచ్చింది. సీనియర్ జడ్జిపై యూట్యూబర్ శుక్లా చేసిన ఆరోపణలు తీవ్రంగా ఉన్నట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. శుక్లాపై సుమోటో కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. యూట్యూబ్‌లో చేసిన ఆరోపణలతో న్యాయ వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని, రాజ్యాంగం భావ స్వేచ్ఛను కల్పిస్తున్నదని, కానీ దానికి నిబంధనలు ఉన్నాయని, అత్యున్నత న్యాయస్థానానికి చెందిన జడ్జీని కించపరిచే రీతిలో ఆరోపణలు చేయడం సరైంది కాదు అని, ఇది ధిక్కరణ అవుతుందని, న్యాయ వ్యవస్థకు చెడు పేరు వస్తుందని సీజేఐ తెలిపారు.

## నదిలో చిక్కుకున్న కారు.. ఏనుగు ఎలా బయటకు లాగిందంటే?



తిరువనంతపురం-నవభూమి: ఒక కారు నదిలో చిక్కుకున్నది. దాని టైర్లు ఇసుకలో కురుకుపోయాయి. దీంతో ఎంత ప్రయత్నించినా ఆ కారు కదలలేదు. అయితే ఒక ఏనుగు ఎంతో ఈజీగా దానిని నది నుంచి బయటకు లాగింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తిరువేగప్పుర గ్రామంలోని నదిలో టయోటా ఫార్చ్యూనర్ ఎస్‌యూవీ చిక్కుకున్నది. కారు టైర్లు నదిలోని ఇసుకలో కూరుకుపోయాయి. దీంతో డ్రైవర్ ఎంత ప్రయత్నించినప్పటికి ఎస్‌యూవీ అక్కడి నుంచి కదలలేదు.కాగా, ఒక ఏనుగును అక్కడకు రప్పించారు. కారు ముందు భాగానికి తాడు కట్టారు. ఏనుగు తన తొండం, నోటితో ఆ తాడును బలంగా లాగింది. దీంతో నదిలో చిక్కుకున్న కారు నీటి నుంచి బయటకు వచ్చింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు సుమారు 2,000 కిలోల బరువున్న ఎస్‌యూవీని ఏనుగు చాలా ఈజీగా నది నుంచి బయటకు లాగడం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోయారు. 'ఇది హార్స్ పవర్ కాదు. ఇది ఏనుగు శక్తి' అని చాలా మంది కొనియాడారు. అయితే రెస్క్యూ వాహనానికి బదులుగా ఏనుగు బలంతో కారును నది నుంచి బయటకు లాగడాన్ని జంతు ప్రియులు విమర్శించారు.

## హైదరాబాద్‌లో రౌడీ షీట్.. గోవాలో సెక్యూరిటీగార్డు హత్య.. అరెస్ట్




హైదరాబాద్ - నవభూమి: హైదరాబాద్‌కు చెందిన ఓ రౌడీ షీటర్ లో మరో హత్య కు పాల్పడ్డాడు. ఓ క్యాషినో సెక్యూరిటీ గార్డు ను కత్తితో నరికి చంపాడు. మరో గార్డును కూడా తీవ్రంగా గాయపర్చాడు. అనంతరం నిందితుడు పారిపోతుండగా దబోలిమ్ ఎయిర్‌పోర్టు లో అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ అల్తాఫ్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీట్ ఉంది. బెయిల్‌పై బయట తిరుగుతున్న అతడు తరచూ గోవాలో క్యాషినోలకు వెళ్లి వస్తుంటాడు. ఈ క్రమంలో ఇటీవల కూడా క్యాషినోకు వెళ్లాడు. పనాజీలోని ఓ స్టార్ హోటల్ క్యాషినోలో ఫూటుగా మద్యం సేవించి హల్‌చల్ చేయడంతో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.దాంతో వారిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ధీరూ శర్మ అనే 30 ఏళ్ల సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సత్యం గోయెంకర్ అనే మరో గార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. దాడి అనంతరం రౌడీ షీటర్ అల్తాఫ్ పారిపోతుండగా దబోలిమ్ ఎయిర్‌పోర్టులో పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఆ ఇద్దరు శివసేన నేతలను మెంటల్ ఆస్పత్రిలో చేర్చాలి : బీజేపీ



న్యూఢిల్లీ-నవభూమి:ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ నేతలైన ఉద్ధవ్ థాకరే, సంజయ్ రౌత్ తదితరులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని, వాళ్లను తక్షణమే మెంటల్ ఆస్పత్రి లో చేర్పించాలని బీజేపీ మండిపడింది. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఆరుగురు ఉగ్రవాదులు బీజేపీలో చేరినా చేరవచ్చునని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో బీజేపీ నేత రామ్ కదమ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఉద్ధవ్ థాకరేతోపాటు ఆయన పార్టీలోని కొందరు నేతలు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, వాళ్లు మెంటల్ ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకోవాలని రామ్ కదమ్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన నేత సంజయ్ నిరుపమ్ కూడా రౌత్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన నేతలు ఎన్డీఏ కూటమిలో చేరాలని ప్రయత్నిస్తున్నారని, కానీ అందుకు అవకాశం ఇవ్వకపోవడంతో ఫ్రస్టేషన్లో ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. రౌత్ వ్యాఖ్యలు భారత జవాన్‌లకు అవమానకరమని అన్నారు.

## ఎన్జీవో కార్యాలయంలో చోరీ.. యువకుడి అరెస్ట్, గాడ్జెట్‌లు స్వాధీనం




న్యూఢిల్లీ-నవభూమి:ఒక ఎన్జీవో కార్యాలయంలో దొంగతనం జరిగింది. మొబైల్ ఫోన్స్, ట్యాబ్స్ వంటి పలు గాడ్జెట్‌లు చోరీ అయ్యాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన 19 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేశారు. కొన్ని గాడ్జెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. మే 13న జనక్‌పురిలోని జనక్ సినిమా కాంప్లెక్స్‌లో ఉన్న 'ప్రొత్సాహన్ ఇండియా ఫౌండేషన్' కార్యాలయంలో దొంగతనం జరిగింది. ఆ రోజు ఉదయం ఆఫీస్‌కు వచ్చిన సిబ్బంది విండో పగిలి ఉండటాన్ని గమనించారు. మూడు మొబైల్ ఫోన్లు, 12 ట్యాబ్స్, లాప్‌టాప్ ఛార్జర్‌తో సహా పలు ఎలక్ట్రానిక్ పరికరాలు చోరీ అయ్యాయని గ్రహించారు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా, పోలీసులు ఈ చోరీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పలు సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. మహావీర్ ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్న 19 ఏళ్ల రోహన్ అలియాస్ ఖంకాను నిందితుడిగా గుర్తించారు. అతడి ఇంట్లో పోలీసులు తనిఖీ చేశారు. ఒక మొబైల్ ఫోన్, 11 ట్యాబ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడితోపాటు స్వాధీనం చేసుకున్న గాడ్జెట్‌లను శుక్రవారం ప్రదర్శించారు. మిగతా వాటిని రికవరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# పాక్ నాలుగు ముక్కలయ్యేది: రాజనాథ్ సింగ్



న్యూఢిల్లీ-నవభూమి:రక్షణ మంత్రి రాజ్‌నాథ్ల పనాజీలో అరేబియా సముద్రంలోని ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధ నౌకను శుక్రవారం సందర్శించి.. నౌకాదళ సిబ్బందితో సంభాషించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌కు ఆయన తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత నౌకాదళం యుద్ధంలో పాల్గొని ఉంటే, పాకిస్థాన్ 1971 యుద్ధంలాగా రెండు కాదు నాలుగు ముక్కలుగా విడిపోయేది అని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు, 'ఉగ్రవాదుల హఫీజ్ సయీద్, మసూద్ అజర్‌లను భారత్‌కు అప్పగించాలి.. పాకిస్థాన్ తరచూ వార్తల కోసం సిద్ధంగా ఉన్నాం' అంటూ ప్రకటిస్తున్నప్పటికీ, ఇది కేవలం మాటలకే పరిమితమవుతుంది.. నిజమైన శాంతికోసం ఉగ్రవాద నిర్మూలనపై పాక్ సంకల్పం చూపించాల్సిన అవసరం ఉంది అని అన్నారు.మెడలో రుమాలు, ముఖానికి మాస్కుతో ఆస్పత్రికి వచ్చిన వ్యక్తి.. కాసేపటికి సిబ్బంది మొత్తం షాక్!

'1971 యుద్ధంలో నౌకాదళం దెబ్బకు పాకిస్థాన్ రెండు ముక్కలైంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా నౌకాదళం యుద్ధంలో చురుకుగా పాల్గొని ఉంటే అది నాలుగు ముక్కలయ్యేదీ' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో నౌకాదళం సైలెంట్‌గా పనిచేసింది.. అయినా కూడా, పాకిస్థాన్ నౌకాదళాన్ని తీరానికే పరిమితం చేయడంలో భారత నౌకాదళం విజయవంతమైంది. వారు సముద్రంలోకి రావడానికి సాహసించలేకపోయారు' అన్నారు. %×చీ% విక్రాంత్ ఆధ్వర్యంలోని క్యారియర్ బ్యాటిల్ గ్రూప్ యుద్ధ విమానాలు, ఎయిర్‌బోర్న్ హెలికాప్టర్లతో కలసి నౌకాదళం సముద్రంపై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పాకిస్థాన్ వాయుసేన మక్రాన్ తీరం నుంచి సముద్రంలోకి రాకుండా అడ్డుకోవడంలో నౌకాదళం విజయవంతమైంది. నౌకాదళ యుద్ధనౌకలు దక్షిణ, పశ్చిమ తీరాల్లో క్షిపణి ప్రయోగాలు చేసి శక్తివంతమైన సందేశాన్ని పంపాయి.

ఇది కేవలం వార్మప్ మాత్రమే

పాకిస్థాన్ భవిష్యత్‌లో ఏదైనా దాడికి సాహసం చేస్తే, ఈసారి భారత నౌకాదళం కూడా యుద్ధంలో పాల్గొంటుంద.. ఇప్పుడు జరిగిందంతా కేవలం వార్మప్ మాత్రమే' అంటూ రాజనాథ్ సింగ్ గట్టి హెచ్చరికలు పంపారు. 'మీరు యుద్ధంలోకి రాకుండానే మీ సంసిద్ధతతో శత్రువుని భయపెట్టారు. మీ శక్తి చూస్తేనే వారు భయపంతో వెనక్కిపోతారు' అని విక్రాంత్ నౌకాదళ సిబ్బందిని ఉద్దేశించి అన్నారు. 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత నౌకాదళం చావుదెబ్బ కొట్టింది. దాయాదికి ఆర్థిక రాజధానిగా గుర్తింపు పొందిన కరాచీ పోర్టుపై దాడిచేయడంతో పాక్ యుద్ధంలో లొంగిపోయింది. నేవీ ఆపరేషన్ ట్రైడెంట్‌తో డిసెంబరు 4 కరాచీ పోర్టును స్వాధీనం చేసుకుంది. అందుకే ఏటా డిసెంబరు 4న భారత నౌకాదళ దినోత్సవంగా జరుపుకుటుంది.భారత తొలి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్.. 2022లో నౌకాదళంలో చేరింది. ఇది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమానికి ఒక మచ్చు తునక. ఇక, భారత్-ఫ్రాన్స్ మధ్య ఒప్పందం ప్రకారం.. భారత నౌకాదళానికి 26 రాఫేల్ మెరైన్ యుద్ధవిమానాలు అందుబాటులోకి రానున్నాయి. విక్రాంత్‌కు ఇప్పటికే ఉన్న MIG-29K%తో పాటు, శాటిలైట్ నిఘా వ్యవస్థ మరింత సామర్థ్యాన్ని

# రూ.500 నోట్ల కట్టల వర్షం



ఒడిశా:- నవభూమి:ఒడిశా విజిలెన్స్ విభాగం ఒకేసారి ఏడు ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించింది. బైకుంఠ నాథ్‌తో పాటు ఆయన కుటుంబం, సన్నిహితులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు జరిపారు. అంగుల్, భువనేశ్వర్, పిపిలి (పూరి) ప్రాంతాల్లో జరిగిన ఈ దాడుల్లో మొత్తం రూ. 2.1 కోట్లు నగదు స్వాధీనం చేసుకున్నారు. అంగుల్‌లోని కరడగడియా ప్రాంతంలో ద్విమహాల నివాస భవనం, భువనేశ్వర్‌లోని దుమ్ముడుమా ఫ్లాట్, పూరిలోని మరో ఫ్లాట్, అంగుల్‌లోని శిక్ష్యకపాడా వద్ద బంధువు నివాసం,సారంగి తండ్రి భవనం, కార్యాలయ ఛాంబర్‌లో విజిలెన్స్ నిర్వహించిన తనిఖీల్లో భారీగా ఆస్తులు బయటపడ్డాయి. అతడి అక్రమాస్తుల చిట్టాను చూసి అధికారులే షాకయ్యారు. నోట్ల కట్టలు, భారీగా బంగారం, నగలు, భూములు, స్థలాలకు సంబంధించిన పత్రాలు వెలుగుచూశాయి. అక్రమార్జనకు అలవాటుపడిన ఆయన అవినీతికి పాల్పడ్డారని అధికారులు తెలిపారు.అంగూల్ నివాసంలో రూ. 1.1 కోట్లు, భువనేశ్వర్ ఫ్లాట్‌లో కోటి రూపాయాలు లభ్యమైనట్టు అధికారులు తెలిపారు. విజిలెన్స్ అధికారులు భువనేశ్వర్ ఫ్లాట్‌కు చేరుకున్న సమయంలో బైకుంఠ సారంగి ఇంట్లో దాచిపెట్టిన నోట్ల కట్టలను కిటికీ నుంచి బయటకు విసిరేశాడని పేర్కొన్నారు. అయితే ఆ నగదును సాక్షుల సమక్షంలో తిరిగి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. దొరికిన సొమ్ములో ఎక్కువ మొత్తంలో రూ.500నోట్లు, కొన్ని రూ.200, రూ.100 నోట్ల కట్టలు ఉన్నాయని తెలిపారు. ఈ ఘటనతో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం, సంబంధిత శాఖలపై దృష్టి కేంద్రీకరించిన విజిలెన్స్,.. ఆయనపై అక్రమాస్తులు అవినీతి నిరోధక చట్టం కింద పలు కేసులు నమోదు చేసింది. అయితే, ఆయన ఇంటిలో లభ్యమైన ఆస్తుల లెక్కింపు కొనసాగుతోందని, కేవలం నగదు మాత్రమే ఇప్పటి వరకూ రూ.2.1 కోట్లు దొరికిందని చెప్పారు. ఇంకా, ఆయనకు ఎక్కడెక్కడ ఆస్తులు, బ్యాంకు లాకర్లు ఉన్నాయనేది విచారణలో పూర్తిగా తెలుస్తుందని

## ఆ ఆరుగురు ఉగ్రవాదులు బీజేపీలో చేరతారేమో..! : సంజయ్ రౌత్



న్యూఢిల్లీ-నవభూమి:ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచే శివసేన (ఉద్ధవ్ థాకరే వర్గం) ఎంపీ సంజయ్ రౌత్ మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి జరిగి నెల దాటినా ఇంతవరకు దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోకపోవడంతో కేంద్రంలోని బీజేపీ సర్కారుపై రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఆ ఆరుగురు ఉగ్రవాదులను పట్టుకోలేకపోయారంటే వాళ్లు బీజేపీలో చేరవచ్చునని వ్యాఖ్యానించారు.ఏదో ఒక రోజు బీజేపీ ఆరుగురు వ్యక్తులను బీజేపీలో చేర్చుకుంటున్నట్లు పత్రికా ప్రకటన చేస్తుందని రౌత్ ఆరోపించారు. అయితే రౌత్ ఆరోపణలను బీజేపీ తిప్పికొట్టింది. ఆయనను పిచ్చాస్పత్రిలో చేర్చాలని వ్యాఖ్యానించింది. అటు ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన నేతలు కూడా సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. వాళ్లను ఎన్డీఏ కూటమిలో చేర్చుకోవడంలేదనే అక్కసుతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించింది.

## నీట్ పీజీ పరీక్షను ఒకే షిఫ్ట్‌లో నిర్వహించండి.. సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ-నవభూమి: దేశ వ్యాప్తంగా జూన్ 15న జరుగనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ - పోస్ట్ గ్రాడ్యుయేట్ 2025 పరీక్షను రెండు షిఫ్టులకు బదులుగా ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. ఒకే షిఫ్టులో పరీక్షను నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది.కాగా, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించే నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ పలు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సంజయ్ కుమార్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపింది.మరోవైపు నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్టులలో నిర్వహించడం 'ఏకపక్షపాతాన్ని' సృష్టిస్తుందని ధర్మాసనం పేర్కొంది. 'ఏ రెండు ప్రశ్నపత్రాలు ఒకే స్థాయిలో కష్టంగా లేదా సులభంగా ఉంటాయని ఎప్పుడూ చెప్పలేం' అని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో నీట్ పీజీ 2025 పరీక్షను ఒకే షిఫ్టులో నిర్వహించాలని సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# రష్యా భారత్ చైనా కూటమి



న్యూఢిల్లీ-నవభూమి:ష్యా-భారత్-చైనా త్రైపాక్షిక కూటమి పునరుద్ధరణకు సమయం ఆసన్నమైందని మాస్కో ప్రకటించింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గే లావ్రోవ్ మాట్లాడుతూ.. 'భారత్, చైనా, రష్యా ల మధ్య ఏర్పడిన త్రైపాక్షిక కూటమిని త్వరగా పునరుద్ధరించాలన్నది మా లోతైన ఆసక్తి' అని చెప్పారు. 'ఇది చాలా క్రితమే (మాజీ రష్యా ప్రధాని) ఎవ్జెనీ ప్రైమకోవ్ సూచనతో ఏర్పడింది. అప్పటి నుంచి 20 సార్లు విదేశాంగ మంత్రులు, ఇతర ఆర్థిక, వాణిజ్య, ఆర్థిక రంగాల అధిపతుల స్థాయిలో సమావేశాలు జరిగాయి' లావ్రోవ్ అన్నారు.తెనాలిలో రోడ్డుపై యువకులకు లాఠీ దెబ్బలు.. ఆయనపై హత్యాయత్నం, ఎస్పీ కీలక ప్రకటనయురేషియాలో సమాన, సురక్షిత సహకార వ్యవస్థ ఏర్పాటు లక్ష్యంగా పర్మ్ నగరంలో జరిగిన అంతర్జాతీయ సామాజిక, రాజకీయ సదస్సులో లావ్రోవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నా అవగాహన ప్రకారం, భారత్-చైనా మధ్య సరిహద్దు అంశాలను శాంతియుతంగా పరిష్కరించేందుకు ఒక అవగాహన ఏర్పడింది. అందువల్ల %=×జ% త్రైపాక్షిక కూటమి పునఃప్రారంభానికి ఇదే సరైన సమయం' అని లావ్రోవ్ చెప్పారు. ఈ క్రమంలో భారత్‌ను చైనా వ్యతిరేక కుట్రల్లోకి లాగేందుకు నాటోపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు.'భారతదేశాన్ని చైనా వ్యతిరేక కుట్రల్లోకి లాగేందుకు నాటో బాహటంగానే ప్రయత్నాలు చేస్తోంది. ఇది ఒక పెద్ద కవ్వింపు (ఉద్రిక్తతకు పాల్పడే చర్య) చర్య.. భారత మిత్రులతో సంభాషణల్లో ఇది స్పష్టంగా అర్థమవుతుంది' అని తెలిపారు.జూన్ 2020లో గల్వాన్ లోయలో భారత-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత త్రైపాక్షిక కూటమి కార్యకలాపాలు నిలిచిపోయాయి. అయితే గతేడాది అక్టోబరులో రష్యాలోని కజాన్ నగరంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మధ్య జరిగిన ద్వైపాక్షిక భేటీ ఇరుదేశాల సంబంధాల్లో కొంత సానుకూలత ఏర్పడిందని భావిస్తున్నారు. ఆ భేటీలో ఇరువురు నాయకులు పరస్పర సంబంధాలను మెరుగుపరచుకోవాలనే అవసరాన్ని వ్యక్తం చేశారు. ఇది కూటమిలో మళ్లీ కదలిక రావడానికి అవకాశం కల్పిస్తుందని భావిస్తున్నారు.డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన అవలంభిస్తోన్న విధానాలతో అంతర్జాతీయంగా ఆందోళనలు నెలకున్నాయి. ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీసిన ట్రంప్.. అమెరికాతో భాగస్వామ్య దేశాలు బలవంతంగా ఒప్పందాలకు అంగీకరించేలా ఒత్తిడి తీసుకొస్తున్నారు. చైనాపై సుంకాలతో విరుచుకుపడ్డారు. అయితే, అమెరికా, చైనాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో అమెరికాకు చెక్ పెట్టాలంటే భారత్, రష్యా, చైనా త్రైపాక్షిక కూటమి మళ్లీ క్రియాశీలకంగా మారాల్సిన సమయం వచ్చింది. రష్యా విదేశాంగ మంత్రి లావ్రోవ్ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇక, 1996-98 మధ్య అప్పటి రష్యా ప్రధాని ఎవ్జెనీ ప్రైమకోవ్ ఆర్ఐసీ త్రైపాక్షిక కూటమిని ప్రతిపాదించారు. బహుపాక్షిక ప్రపంచ పద్ధతిని ప్రోత్సహించడం, పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని అడ్డుకోవడం, ఆర్థిక, వ్యూహాత్మక, భద్రతా సహకారాన్ని అభివృద్ధి, యూరేషియన్ (ఆసియా-ఐరోపా మధ్య ప్రాంతం) సమానంగా సహకారం, శాంతి స్థాపనే లక్ష్యంగా దీనిని ఏర్పాటుచేశారు. ఈ కూటమి మొదటి సమావేశం 2002లో జరిగింది. మూడు దేశాలు విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. 2000ల తర్వాత: పలు రౌండ్లలో మంత్రిత్వ స్థాయిలో భేటీలు కొనసాగాయి. కానీ, 2020 జూన్ గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు దెబ్బతినడంతో ల్ల ఈ కూటమి

## మొబైల్ ఫోన్స్ వెలుగులో.. నలుగురు మహిళల ప్రసవం

లక్నో-నవభూమి: ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంట్ లేకపోవడంతో అంధకారం నెలకొన్నది. జనరేటర్ ఉన్నప్పటికీ దానిని వినియోగించలేదు. దీంతో మొబైల్ ఫోన్స్‌లోని టార్చ్‌లైట్ వెలుగులో నలుగురు మహిళలకు ప్రసవం జరిగింది. (%ఔశీఎవఅ ఐవశ్రీఱజవతీ ఖఅసవతీ ౌ్రష్ట్రశీఅవ%'%ం ాఱస్త్రష్ట్ర%) ఈ విషయం బయటపడటంతో దర్యాప్తునకు ఆదేశించారు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బెరువార్‌బరిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సోమవారం రాత్రి నిండు గర్భిణీలైన నలుగురు మహిళలు మొబైల్ ఫోన్ల వెలుగులో శిశువులకు జన్మనిచ్చారు.

కాగా, ఈ సంఘటనపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ స్పందించారు. ఈ సంఘటనపై దర్యాప్తు కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బెరువార్‌బరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ మూడు రోజుల కిందట కాలిపోయిందని చెప్పారు. అయితే ఆరోగ్య కేంద్రంలో జనరేటర్, డీజిల్ అందుబాటులో ఉన్నప్పటికీ ఇలా జరిగిందని అన్నారు. దర్యాప్తు నివేదిక అందిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చీఫ్ మెడికల్ ఆఫీసర్ హామీ ఇచ్చారు.

# మూన్‌కు వెళ్లి మాయమైన కొత్తజంట



న్యూఢిల్లీ-నవభూమి: వాళ్లు మే 23న చిరపుంజిలో చివరిసారిగా కనిపించారు. ఆ తర్వాత నుంచి వారి గురించి ఎలాంటి సమాచారం లేదు. రఘు-సోనమ్ బైక్ అద్దెకు తీసుకుని కొండ ప్రాంతానికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఒక చోట బైక్ వదిలేసి నడుచుకుంటూ వెళ్లారని భావిస్తున్నారు. మేఘాలయ ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. గాలింపు చర్యలు ముమ్మరం చేసింది. వారి కుటుంబ సభ్యులు కూడా ఆచూకీ తెలిపిన వారికి రూ.5 లక్షల రివార్డు ప్రకటించారు. మంగళవారం రాత్రి రెండు బ్యాగులు దగ్గర్లోని పొదల వద్ద కనుగొన్నట్ట్లట సమాచారం. బుధవారం వర్షాల కారణంగా కొంతసేపు గాలింపు తాత్కాలికంగా నిలిపివేశారు .ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా ఈ విషయంపై స్పందించారు. 'మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన కొత్త జంటకు సంబంధించి ఒక దురదృష్టకర సంఘటన జరిగింది. వాళ్లు కనిపించకుండా పోయారని మాకు సమాచారం అందింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా నాతో మాట్లాడారు. అక్కడి హోంశాఖ నుంచి కూడా ఫోన్లు వచ్చాయి. నేను వ్యక్తిగతంగా ఈ విషయంపై రోజు పర్యవేక్షిస్తున్నాను. పోలీసులు, అధికారులు మాత్రమే కాదు, స్థానిక ప్రజలు కూడా ఆ జంట కోసం వెతుకుతున్నారు. సోరా ప్రాంతానికి వచ్చే పర్యాటకులు మాకు కుటుంబ సభ్యుల్లాంటివారు. ప్రతి గ్రామస్థుడూ నిర్విరామంగా శ్రమిస్తున్నారు. సానుకూలమైన ఫలితాలు త్వరలో లభిస్తాయని ఆశిస్తున్నాం' అని ఆయన వీడియోలో తెలిపారు.వర్షాలు కురుస్తుండటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతోందని ముఖ్యమంత్రి చెప్పారు. వారి జాడ తెలుసుకోడానికి సాంకేతికతను ఉపయోగిస్తున్నామని ఆయన అన్నారు. చిరపుంజిలో భారీ వర్షాలు పడుతుండటంతో వెతకడం కష్టంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సంఘటన మేఘాలయ పర్యాటక ప్రాంతాలలో భద్రతకు సంబంధించి ఓ హెచ్చరికగా మారింది. అందుకే సీఎం కాంగ్రా ఈ మిస్సింగ్ వ్యవహారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## ప్రమాదంలో ప్రజలు.. 75 శాతం కోల్పోనున్న హిందూ కుష్ హిమాలయాలు

న్యూఢిల్లీ-నవభూమి:: ఓ కొత్త శాస్త్రీయ అధ్యయనం షాకింగ్ విషయాలను ప్రకటించింది. దాదాపు రెండు బిలియన్ల మంది ప్రజలకు కీలకమైన నీటి వనరుగా ఉన్న హిందూ కుష్ హిమాలయాలు (%ఎఱఅఎబ ఖబంష్ట్ర ఎఱఎఝశ్రీఝఝం%).. ఈ శతాబ్దం చివరి నాటికి హిమానీనద ఐస్‌లో 75 శాతం వరకూ కోల్పోవచ్చని తెలిపింది. ఈ హెచ్చరిక ఆసియా అంతటా నీటి భద్రతపై కీలక పరిణామాలను సూచిస్తుంది.


ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికీకరణ పెరిగి ముందుస్థాయిల కంటే 2 డిగ్రీల సెల్సియస్ పెరిగితే ఇది సాధ్యమవుతుందని పరిశోధన వెల్లడించింది. ఓ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయన ఫలితాలు, వాతావరణ చర్యలను మరింత వేగంగా బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
శనివారం
31 । మే । 2025




# కారం గుట్టు తెలిసింది

**కొన్ని మిరపకాయలు తక్కువ కారంగా ఉంటాయి. మరికొన్ని చాలా ఎక్కువ కారంగా ఉంటాయి. అయితే ఇలా ఉండడానికి కారణమేంటన్నది శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం...**



మిరపకాయల్లో ఉండే క్యాప్సైసినోయిడ్స్ సమ్మేళనాల (క్యాప్సైసిన్, డిహైడ్రోక్యాప్సైసిన్) వలన కారం ఘాటు వ న్ననకు తెలుస్తుంది. శాస్త్రవేత్తలు పలు రకాల మిరప పొడులను, మరికొన్నింటిని టమాట రసంలో కలిపి టేస్టర్లతో పరిశీలించారు. అవి కాక ఇంకా మరికొన్ని రసాయన విశ్లేషణలు కూడా చేశారు. చివరికి క్యాప్సైనోసైడ్ ఐ, రోసియోసైడ్, జింజర్గ్లికోలిపిడ్ ఎ అనే సమ్మేళనాలు ఎక్కువ మొత్తంలో ఉన్న మిరపకాయల్లో ఘాటు తక్కువగా ఉందని గుర్తించారు. ఈ మూడు సమ్మేళనాల్లో గ్లూకోజ్, చక్కెర ఉంటాయి. అందుకే ఇవి ఎక్కువగా ఉన్న మిరపకాయలు తక్కువ కారం కలిగి ఉంటాయి.

# సమస్యల్లో ఉన్నారని కొంతమందికి సలహాలిస్తున్నారా, ఏరికోరి ప్రాబ్లమ్స్ తెచ్చుకున్నట్లే..



మనం కష్టాల్లో ఎవరైనా వచ్చి ఓదార్చితే ఆనందంగా అనిపిస్తుంది. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు మనకి ఏదైనా సలహాలు ఇవ్వాలనిపిస్తుంది. అది వారు పాటించినా, పాటించకపోయినా మనం ఇచ్చే సలహాని వారు రిసీవ్ చేసుకుంటే చాలనిపిస్తుంది. కానీ, కొందరికీ అలాంటి సలహాలు ఇవ్వకపోవడమే మంచిది.

తెలియని వారికి ఏదైనా విషయం చెప్పినప్పుడు, వాటిని వారు పాజిటీవ్‌గా తీసుకుంటే బాగుంటుంది. అయితే, కొంతమంది అలా చేయరు. మనం అందరికీ సలహాలు ఇవ్వడం, కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలనుకోవడం అన్నిసార్లు మంచిది కాదు. ఇదే అలవాటు కారణంగా కొన్నిసార్లు కష్టాలకి లోనవుతారు. దీని వల్ల చాలా ఇబ్బందులు వస్తాయి.

మీరు ఎవరికైనా హెల్ప్ చేయాలనుకున్నప్పుడు, ఏదైనా సజెషన్స్ ఇవ్వాలనుకున్నప్పుడు వారిలో కనిపించే కొన్ని లక్షణాలను అర్థం చేసుకుని ఇవ్వాలి లేదంటే మీరే కష్టాలను కోరి మరీ తెచ్చుకున్నవారవుతారు.

మంచితనం మంచిదే.. కానీ, ఆ మంచితనాన్ని ఎప్పుడు ఎక్కడ వాడుతున్నామనేది ముఖ్యం. కొన్నిసార్లు మన మంచితనం మనకే సమస్యల్ని తీసుకొస్తుంది.

కొంత మంది పైకి మంచిగానే ఉన్నా సెల్ఫిష్‌గా ఆలోచిస్తారు. ఏదైనా మంచి జరిగితే వారికి మాత్రమే జరగాలని కోరుకుంటారు. మనకి అవసరమైన టైమ్‌లో తిరిగి సాయం చేయరు. ఇలాంటి వారికోసం మీరు మీ జ్ఞానాన్ని వృథా చేయొద్దు.

అహంకారం ఉన్నవారికి

గర్వం, అహంకారం ఉన్నవారు ఎప్పుడు కూడా పక్కవారి అభిప్రాయాలను ఆమోదించరు. వారు అనుకున్నది, వారికి తోచిందే సరైందని నమ్ముతారు. ఇలాంటి వారికి మీరు సజెషన్ ఇస్తే ఎలాంటి ఉపయోగం ఉండదు సరికదా.. కొన్నిసార్లు అవమానిస్తారు కూడా.. కాబట్టి, సైలెంట్‌గా ఉండడం మంచిది.

**కపుల్స్ మధ్యలో**

?దంపతుల మధ్య గొడవలు కామన్. అప్పుడే వారు గొడవపెట్టుకుంటారు. వెంటనే కలిసిపోతారు. ఇది తెలియని చాలా మంది అనవసరంగా మధ్యలోకి వెళ్లి చివరకు వారే తప్పు చేసినవారవుతారు. కాబట్టి, మీరు ఇలాంటిగొడవలకి వీలైనంత దూరంగా ఉండడం మంచిది. పైగా అడిగితే కానీ, సలహా ఇవ్వకపోవడం మంచిది.

**చెడు అలవాట్లు**

అందరికి మంచి అలవాట్లే ఉండవు. కొంతమందికి పొగతాగడం, మద్యం తీసుకోవడం లాంటివి ఉంటాయి. ఇవి మంచివి కావని మీరు వారికి సలహాలిచ్చేలోపే వారే మిమ్మల్ని ఎగతాళి చేసే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి వారికి ఎప్పుడు కూడా మీరు అడగందే సలహాలివ్వొద్దు.

**అర్థం చేసుకోలేనివారికి**

అందరూ ఒకేలా ఉండరు. పాజిటీవ్‌గా ఆలోచించరు. మీ ఉద్దేశ్యం మంచిదే కావొచ్చు. కానీ, ఎదుటివారు దాన్ని తప్పుగా అనుకుంటారు. కొన్నిసార్లు అది పీక్స్‌లోకి వెళ్లి మరి అవమానంగా ఫీల్ అయి మీతో సరిగా

# ఏం చేసినా జుట్టు రాలడం తగ్గట్లేదని బాధపడుతున్నారా

బయటికి వెళ్లినప్పుడు ఎవరైనా పొడవైన జుట్టుతో కనిపిస్తే అబ్బా ఎంత బాగుంది జడ. మన జుడ కూడా అలా ఉంటే బాగుండేది అని చాలా మందే అనుకుంటారు. కానీ, ఏం చేసినా జుట్టు కాస్తా పెరుగుతూ సన్నగా కనిపించేసరికి పిలకలా ఉన్న జుట్టుని చూసి చిన్న జుట్టైనా సరే చక్కగా ఒత్తుగా కనిపిస్తే బాగుంటుందని కట్ చేసుకుంటున్నారు. దీంతో పొడవైన, ఒత్తైన జడ ఉన్నవారు కనిపించడమే కష్టమైపోతోంది. అలాంటి వారు కొన్ని చిట్కాలతో ఒత్తైన, పొడవైన జుట్టుని పొందొచ్చు. దానికోసం ఏం చేయాలో తెలుసుకోండి.



**స్కాల్ప్ మసాజ్**

పొడవైన, ఒత్తైన జుట్టు చాలా మంది డ్రీమ్ అని చెప్పొచ్చు. దీనికోసం చాలా మంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తారు. అయితే, మనం రోజూ చేసే కొన్ని మార్పులతో జుట్టుని ఒత్తుగా, పొడుగ్గా పెంచుకోవచ్చు. అలాంటి వాటిలో స్కాల్ప్ ఒకటి. స్కాల్ప్ మసాజ్‌తో బ్లడ్ సర్క్యూలేషన్ ఒకటి. దీని వల్ల జుట్టు పెరుగుతుంది.

**ఆముదం**

జుట్టుకి నూనె రాయడం చాలా ముఖ్యం. వారంలో రెండు సార్లైనా జుట్టుకి నూనె రాయండి. ఆ ఆయిల్ కూడా జుట్టుని పెంచేదిలా ఉండాలి. అలాంటి వాటిలో ఒకటి ఆముదం. ఆముదంలో ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జుట్టుని ఒత్తుగా పొడుగ్గా పెరిగేలా చేస్తాయి. అందుకే, పూర్వ కాలం నుంచి మన పెద్దవారు ఆముదాన్ని వాడేవారు. ఇది చూడ్డానికి చిక్కగా ఉంటుంది. కానీ, జుట్టుకి చాలా మంచిది. ఇక కొబ్బరినూనె కూడా జుట్టు, స్కాల్ప్‌కి మాయిశ్చరైజేషన్‌ని అందించి జుట్టు బ్రేక్ కాకుండా చేస్తుంది

**అలోవెరా**

అలోవెరా జెల్ కూడా అందాన్ని పెంచడంలో కీ రోల్ పోషిస్తుంది. దీనికోసం అలోవెరా నుంచి జెల్ తీసి నేరుగా జుట్టు, స్కాల్ప్‌కి అప్లై చేసి మసాజ్ చేయండి. దీని వల్ల కూడా జుట్టు పెరుగుతుంది. స్కాల్ప్ హెల్దీగా మారుతుంది.

**మెంతులు**

మెంతులు కూడా జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని వాడడం వల్ల స్కాల్ప్‌కి పోషణ అందుతుది. జుట్టు కుదుళ్లు బలంగా మారతాయి. దీనికోసం మెంతులని నానబెట్టి మిక్సీ పట్టి ఆ పేస్ట్‌ని హెయిర్‌ప్యాక్‌లా వేయండి. మిగతా హెయిర్‌ప్యాక్‌లో కూడా వీటిని కలిపి జుట్టుకి అప్లై చేయండి.

హెల్దీ ఫుడ్

మనం తీసుకునే ఫుడ్ కూడా జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కీ రోల్ పోషిస్తుంది. అందుకోసమే మంచి పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా బయోటిన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. వీటి వల్ల జుట్టులు బలంగా పెరుగుతుంది. వీటితో పాటు ప్రోటీన్ పుష్కలంగా తీసుకోండి. ఇవి ఆరోగ్యానికి ఎంత మంచివో జుట్టు ఆరోగ్యానికి కూడా అంతే మంచివి. జుట్టు బలంగా పెరగడానికి హెల్ప్ చేస్తాయి.

**స్టైలింగ్ వద్దు**

కొంతమంది జుట్టుపై రకరకాల ప్రయోగాలు చేస్తారు. హీట్ ప్రొడక్ట్స్, స్ప్రేలు, కలర్స్ వాడుతుంటారు. దీని వల్ల జుట్టు డ్యామేజ్ అవుతుంది. సరిగా పెరగదు. మధ్యలోనే తెగిపోతుంది. కాబట్టి, వీటిని ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. జుట్టుని ఆరబెట్టుకునేందుకు హెయిర్ డ్రయ్యర్స్ వాడుతారు. దీని వల్ల కూడా జుట్టు డ్యామేజ్ అయ్యే అవకాశం ఉంది. అందుకే, అలా కాకుండా జుట్టుని సహజంగా ఆరేలా చూసుకోండి.

కట్ చేయడం

జుట్టుని రెగ్యులర్‌గా ట్రిమ్ చేయడం మంచిది. దీని వల్ల చివర్లలో చిట్లిపోవడం తగ్గి జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరుగుతుంది. కాబట్టి, జుట్టుని కనీసం మూడు నుంచి 6 నెలలకి ఓ సారైనా ట్రిమ్ చేయడం మంచిది. దీని వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. గమనిక :ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు.

# వెండి పట్టీలతో ప్రయోజనాలెన్నో

పాదాలకు వెండి పట్టీలు పెట్టుకోవడం అనేది ఒక సంప్రదాయంగా వస్తోంది. ఆడపిల్లలు, యువతులు, మధ్యవయసు మహిళలు తమ పాదాల అలంకరణలో వీటికి ప్రత్యేక స్థానం ఇస్తూ ఉంటారు. కేవలం అందానికి మాత్రమే కాదు ఆరోగ్యానికి కూడా ఈ వెండి పట్టీలు దోహదం చేస్తాయి. ఆ వివరాలు తెలుసుకుందాం....



పాదాలకు వెండి పట్టీలు పెట్టుకోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. పాదాల నొప్పి, వాపులు తగ్గుతాయి. ఎముకలు బలపడతాయి. మోకాళ్ల నొప్పి, నడుం నొప్పి నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది.

వెండిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. అందుకే వెండి పట్టీలు పెట్టుకుంటే పాదాలకు ఫంగల్ ఇన్ఫెక్షన్లు రావు.

వెండి శీతల లోహం. నిత్యం వెండి పట్టీలు పెట్టుకుని ఉండడం వల్ల మహిళల్లో శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. శరీరానికి చలువదనం చేకూరుతుంది. వేసవిలో పాదాలు వేడెక్కడం, అరికాళ్లలో చెమటలు పట్టడం లాంటి సమస్యలు తగ్గుతాయి.వెండి... శరీరంలోని విద్యుత్ చలన శక్తిని సమన్వయం చేస్తుంది. అందుకే మహిళలు తమ పాదాలకు వెండి గొలుసులు, పట్టీలు పెట్టుకోవడం వల్ల నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. దీనివల్ల శరీరంలోని హార్మోన్లు సమతౌల్యంలో పనిచేస్తాయి. రుతు సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.

రంగురంగుల రాళ్లు, మువ్వలతో విభిన్న ఆకృతుల్లో రూపొందించిన పట్టీలు పెట్టుకోవడం వల్ల మహిళలకు మానసిక ఆనందం కలుగుతుంది.

అధిక బరువున్న పట్టీలు కాకుండా తేలికగా ఉన్నవాటిని ధరిస్తే నడవడానికి సౌకర్యవంతంగా ఉంటుంది. నాణ్యమైన వెండితో రూపొందించిన పట్టీలు ఎంచుకోవడం మంచిది.



# నాట్యమే శ్వాసగా..



నృత్యం అంటే ఆమెకు ప్రాణం. ఎంతంటే... 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించి అభ్యాసం చేసేటంత.ఇప్పుడు ఉన్నతోద్యోగిగా బాధ్యతలు నిర్వరిస్తూ... కళాకారిణిగానూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు వెంట్రాప్రగడ వాణీభవాని. తన అడుగుజాడల్ని అనుసరిస్తూ, చిన్నవయసులోనే ప్రతిభను ప్రదర్శిస్తున్న కుమార్తెకు మార్గదర్శిగా నిలుస్తున్న ఆమె "నృత్యం జీవితాంతం కొనసాగించాల్సిన ఒక తపస్సు" అంటున్నారు. తన నృత్య ప్రయాణం గురించి, అభిరుచుల గురించి, నృత్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి 'నవ్య'తో ఆమె సంభాషించారు.

"నృత్యం... సమాహార కళ. అంటే అనేక కళా రూపాల సమ్మేళనం. సంగీతం, సాహిత్యం, (పాత్రల) మానసిక శాస్త్రం, రంగాలంకరణ... ఇంకా ఎన్నో కలిస్తేనే నృత్యం. అలాంటి కళతో నాకు బాల్యంలోనే పరిచయం ఏర్పడింది. క్రమంగా అది నా జీవితంతో పెనవేసుకుపోయింది. నేను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక స్కూల్‌లో చదువుతున్నప్పుడు మాకు డ్యాన్స్ క్లాస్ ఉండేది. టీచర్లు కూడా నన్ను బాగా ప్రోత్సహించేవారు. కానీ అప్పట్లో నేను తీసుకున్నది పరిపూర్ణమైన శిక్షణ అని చెప్పలేను. అభ్యాసం మాత్రం కొనసాగిస్తూనే వచ్చాను. అయితే నృత్యం పట్ల నాకు శ్రద్ధ, భక్తి, ఎలాగైనా నిష్ణాతురాలు కావాలనే పట్టుదల కలిగించినది... కళాతపస్వి కె.విశ్వనాథ్‌గారి 'స్వర్ణకమలం' సినిమా. కొన్నేళ్ళ తరువాత ఆయన సమక్షంలోనే అరంగేట్రం (రంగప్రవేశం) చేయడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తాను. కానీ మధ్యలో చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయి.

**అది గొప్ప ఆరంభం**

ఇంటర్ చదవడానికి హైదరాబాద్ వచ్చాను. నల్లకుంటలో మా అమ్మమ్మగారి ఇంట్లో ఉండేదాన్ని. అక్కడ సుప్రసిద్ధ నాట్య గురువు మద్దాళి ఉషాగాయత్రి గారి దగ్గర చేరాను. ఒకవైపు ఇది కొనసాగుతూ ఉండగా... మా నాన్నగారు హఠాత్తుగా మరణించారు. ఆయన రెవెన్యూ శాఖలో పని చేసేవారు. కారుణ్య నియామకం కింద ఆయన ఉద్యోగం నాకు ఇచ్చారు. దాంతో కరీంనగర్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. అప్పటికి నాకు పంతొమ్మిదేళ్ళు. నా నాట్యాభ్యాసం ఆగిపోయే పరిస్థితి వచ్చింది. కానీ ఎలాగైనా కొనసాగించాలని అనుకున్నాను. అప్పుడు మా తల్లిగారు, సోదరి నాకు చాలా మద్దతుగా నిలిచారు.. నిష్ణాతులైనవారి దగ్గరే విద్య నేర్చుకోవాలని నా తపన. ఈ విషయం మా గురువుగారితో మాట్లాడాను. ఆమె ప్రోత్సాహంతో... వారాంతాల్లో కరీంనగర్ నుంచి 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్ వచ్చి నృత్యాభ్యాసం చేసేదాన్ని. కొన్నాళ్ళకు హైదరాబాద్‌లో పౌర సరఫరాల శాఖలో ఖాళీలు ఉన్నాయని తెలిసింది. దరఖాస్తు చేసుకొని... రెవెన్యూ శాఖ నుంచి ఆ శాఖలోకి మారి, హైదరాబాద్ వచ్చేశాను. అవసరమైన వనరులు సమకూర్చుకున్నాక, నా ఇరవయ్యారో ఏట... హైదరాబాద్ రవీంద్రభారతిలో... కె.విశ్వనాథ్‌గారు, ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్‌గారు తదితరుల సమక్షంలో నా రంగప్రవేశం ఘనంగా జరిగింది. నృత్య కళాకారిణిగా నాకు గొప్ప ఆరంభాన్ని అందించింది. నా అభిరుచి గురించి నా భర్త భరణికి, నా అత్తింటివారికి ముందుగానే చెప్పాను. వారు దాన్ని ఆమోదించారు. వారి ప్రోత్సాహం లేకపోతే ఉద్యోగ బాధ్యతలను, కళాభిరుచిని



సమాంతరంగా కొనసాగించడం సాధ్యమయ్యేది కాదు.

అనన్య కృషి..మా అమ్మాయి నూతన అనన్య కూడా నా గురువు ఉషాగాయత్రి గారి దగ్గరే శిక్షణ పొందుతోంది. ఇప్పుడు తన వయసు పధ్నాలుగేళ్ళు. తనకు బాల్యం నుంచి సంప్రదాయ నృత్యం అంటే ఆసక్తి ఎక్కువ. అనేక ప్రదర్శనలు ఇచ్చింది. ఆరేళ్ళ వయసులో 'గోదా కళ్యాణం'లో చిన్న గోదాదేవి, 'శివభక్త మార్కండేయ'లో మార్కండేయుడు లాంటివి వీటిలో ఉన్నాయి. మా అమ్మాయి నాతో కలిసి రవీంద్ర భారతిలో 'అలమేలు మంగ... హరి అంతరంగ' అనే నృత్య నాటికను ప్రదర్శించింది. తల్లి, కుమార్తె కలిసి చేసిన అరుదైన సంప్రదాయ నృత్యంగా ఇది ప్రశంసలు పొందింది. 2022-23లో... 'సెంటర్ ఫర్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్' (సిసిఆర్‌టి) నుంచి 'కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్' (సిటిఎసఎసఎస్) కింద తెలంగాణ నుంచి ఉపకార వేతనం పొందిన 15 మంది డ్యాన్సర్లలో అనన్య కూడా ఉంది. శ్రీమద్భగవద్గీతలోని మొత్తం 700 శ్లోకాలను పూర్తిగా కంఠస్థం చేసింది. ఈ నెల 18న నిర్వహించిన పరీక్షలో గెలిచి... మైసూరు అవధూత దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా బంగారు పతకాన్ని, సర్టిఫికెట్‌ను అందుకుంది. నేను ప్రస్తుతం తెలంగాణ పౌరసరఫరాల శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. కూచిపూడి నృత్యరీతిలో 'బి హై గ్రేడ్'కు ప్రసారభారతి నన్ను అప్‌గ్రేడ్ చేసి గౌరవించింది. అవకాశం వచ్చినప్పుడల్లా నర్తకిగా నా అభినయాన్ని ప్రదర్శిస్తున్నాను. దీనికి మా శాఖ అధికారుల ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది. మా అమ్మాయి నూతన అనన్యకు నాట్యంలో ఇతర అంశాల్లోనూ తర్ఫీదు, ప్రోత్సాహం అందిస్తున్నాను.

**పర్యావరణ పరిరక్షణ కూడా...**

నాకు గార్డెనింగ్ ఇష్టం. మా ఇంటి టెర్రస్ మీద తోట పెంచుతున్నాను. పర్యావరణ పరిరక్షణ, ప్రకృతిని, పక్షులను కాపాడడం, పరిరక్షించడం గురించి ప్రచారం చేసి, అవగాహన కల్పించడం కోసం నేను, మా అమ్మాయి కృషి చేస్తున్నాం. రోజూ మా వంటింటి బాల్కనీకి 25-30 పక్షులు వస్తాయి. వాటికి నీరు, తృణధాన్యాలు అందిస్తూ, వాటి కిలకిలారావాలను విని ఆనందించడం ఎన్నో ఏళ్ళుగా అలవాటైపోయింది. "వీటన్నిటికీ మీకు తీరిక ఎక్కడుంటుంది?" అనే ప్రశ్న నాకు తరచూ ఎదురవుతూ ఉంటుంది. ఎలాంటి ఒత్తిడి లేకుండా చేయడానికి, చేస్తున్న ప్రతి పనిని ఆస్వాదించడానికి కారణం... నృత్యమే. నృత్యకళాకారులకు శరీరాన్ని, మనస్సును బ్యాలెన్స్ చేసుకోవడం అలవాటైపోతుంది.. వేదిక మీద ఏమాత్రం తడబడినా దాని ప్రభావం ప్రదర్శన మీద పడుతుంది. రసాభాస అవుతుంది. కాబట్టి ప్రతి క్షణం అప్రమత్తతతో, ఏకాగ్రతతో ఉండాలి. దీనివల్ల ప్రతి పనీ పరిపూర్ణతతో చేయడం అలవాటైపోతుంది. అది నా ఉద్యోగ జీవితానికి కూడా ఎంతో ఉపకరిస్తోంది. చిన్నప్పుడు నృత్యం నేర్చుకొని, మధ్యలో మానేసినవారు ఎంతోమంది ఉన్నారు. వారికి నేను ఇచ్చే సూచన ఏమిటంటే... మళ్ళీ ప్రారంభించండి. అప్పుడు మీలో కలిగే మార్పు మీకు ఆశ్చర్యాన్నే కాదు, ఆనందాన్నీ ఇస్తుంది."

**నర్తనం... ఎన్నిటికో దోహదం**

నృత్యం వల్ల అపారమైన ప్రయోజనాలున్నాయి. ఇది కదలికల ద్వారా చేసే ధ్యానం లాంటిది. అర్థంతో, లయతో కదలికలను సమన్వయం చేసుకోవాలి. అదే సమయంలో భంగిమలను సరిగ్గా ప్రదర్శించగలగాలి. దీనివల్ల ఏకాగ్రత పెరుగుతుంది.దైవసంబంధమైన కీర్తనలను, గీతాలను నేర్చుకోవడం, వాటి అర్థాలను తెలుసుకోవడం, ఆ భావాలను ప్రదర్శించడం కూడా ధ్యానాన్ని అభ్యసించడం లాంటిదే. సంప్రదాయ నృత్య రూపకల్పనలో కుడివైపు, ఎడమవైపు కదలికలు ఉంటాయి. దీనివల్ల మెదడులోని ఇరు భాగాలనూ సమానంగా ఉపయోగించగలిగే సామర్థ్యం కలుగుతుంది. జీవన నైపుణ్యాలమీద దీని ప్రభావం ఉంటుంది. నృత్యం అంటే శరీరం, ఆత్మల కలయిక. అది యోగ సూత్రాల సమగ్రతను ప్రతిఫలిస్తుంది. దుస్తులు, ఆభరణాలు, మేకప్, రంగాలంకరణతో సహా నృత్యంలో అనేక అంశాలు భాగంగా ఉంటాయి. వీటన్నిటికీ సమయాన్ని ఖర్చు చెయ్యాలి. దానికి ఎంతో ఓపిక కూడా కావాలి. ప్రస్తుత తరం పిల్లల్లో అసహనం తరచుగా కనిపిస్తోంది. నృత్యభ్యాసం దాన్ని నివారిస్తుంది. అలాగే నాట్య కళారంగంలో పెద్దలకు, గురువులకు గౌరవం ఇవ్వడం తప్పనిసరి సంప్రదాయం. అది నిజ జీవితంలోనూ అలవాటవుతుంది. క్రమశిక్షణ పెరుగుతుంది. ప్రదర్శించే అంశానికి సంబంధించిన సందర్భం, సారాంశం, సందేశం లాంటి వాటిపై అవగాహన పెరుగుతుంది.



## వారాంతంలో తప్పని నష్టాలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే

**ముంబై-నవభూమి:**గురువారం ముగింపు (81, 633)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఉదయం కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. ఆ తర్వాత ప్రధాన షేర్లలో అమ్మకాలు మొదలు కావడంతో నష్టాల బాట పట్టాయి. ఒకదశలో 81, 451 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 182 పాయింట్ల నష్టంతో 81, 451 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది.




చివరకు 82 పాయింట్ల నష్టంతో 24, 750 వద్ద రోజును ముగించింది.ఎన్సెక్స్‌లో ఎస్బీఐ, ఎటర్నల్, ఎల్ అండ్ టీ, బజాజ్ ఫిన్‌సెర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, టాటా స్టీల్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 37 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ మాత్రం 203 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.57గా ఉంది.

## పీపీఎఫ్ నుంచి నెలకు లక్ష పన్ను లేకుండా పొందాలంటే ఎన్నేళ్లు పడుతుంది



**ముంబై-నవభూమి:** వ్యవసాయం, వ్యాపారం లేదా ఉద్యోగం చేస్తున్న వారు ఎలాంటి రిస్క్ లేకుండా సేవింగ్ చేయాలని చూస్తునారా. అలాంటి వారికి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ) స్కీం బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇది కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే పథకం. దీనిలో ఎలాంటి రిస్క్ ఉండదు. అంతేకాదు మీరు దీనిలో మీరు చేసిన పెట్టుబడికి పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. అయితే ఈ స్కీం ద్వారా పన్ను లేకుండా నెలకు లక్ష రూపాయలకుపైగా పొందడానికి ఎన్నేళ్ల సమయం పడుతుంది. ఎడాదికి ఎంత పెట్టుబడి చేయాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక పొదుపు పథకం. దీని ముఖ్య లక్ష్యం ప్రజలలో పొదుపు అలవాటును పెంచి, భవిష్యత్తులో ఆర్థిక భద్రత కల్పించడం. దీని వ్యవధి 15 సంవత్సరాలు, కానీ దీన్ని 5 సంవత్సరాల బ్లాకులుగా పొడిగించుకోవచ్చు. దీనిలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మీ పెట్టుబడి సురక్షితంగా ఉంటుంది. సెక్షన్ 80%జ% ద్వారా ఏడాదికి రూ. 1.5 లక్షల వరకు ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు. ప్రస్తుతం %ఱూఖీ%లో వార్షిక వడ్డీ రేటు 7.1%గా ఉంది. ఈ రేటును ప్రతి త్రైమాసికానికి ప్రభుత్వం సమీక్ష చేస్తుంది. ఆయా పరిస్థితులను బట్టి దీని వడ్డీ రేటు మారుతుంది. ఈ స్కీంలో ఏడాదికి గరిష్టంగా రూ.1.5 లక్షలు మాత్రమే ఇన్వెస్ట్ చేసే ఛాన్సుంది.

**నెలకు లక్ష ఎప్పుడు వస్తుంది**

మీరు ఈ స్కీంలో 33 ఏళ్ల పాటు ఏడాదికి రూ.1.5 లక్షల చొప్పున మొత్తం రూ.49.5 లక్షలు ఇన్వెస్ట్ చేయాలి. ఆ క్రమంలో మీకు వడ్డీ రూపంలోనే రూ.1.45 కోట్లు లభిస్తాయి. ఆ తర్వాత వచ్చే మొత్తం మీకు రూ.1.95 కోట్లు అవుతుంది. దీనిపై మీరు సంవత్సరానికి 7.1% వడ్డీ తీసుకుంటే దాదాపుగా రూ.16.25 లక్షలు వస్తాయి. అంటే నెలకు మీరు దాదాపు రూ.1.15 లక్షలు ట్యాక్స్ ఫ్రీగా పొందవచ్చు.

**15 ఏళ్ల తర్వాత ఏం చేయాలి**

మీ ఖాతా 15 ఏళ్లు పూర్తైన తర్వాత మీరు రెండు ఆప్షన్లు ఎంచుకోవచ్చు. డిపాజిట్లు చేయకుండా కొనసాగించడం. ఆ క్రమంలో మీకు ప్రతి నెల వడ్డీ లభిస్తూనే ఉంటుంది. అదే సమయంలో మళ్లీ డిపాజిట్లు కూడా చేసుకోవచ్చు. దీనిలో పెట్టుబడి చేసిన మొత్తంపై వడ్డీపై వడ్డీ లభిస్తుంది. ఈ ఖాతాను పిల్లల పేరుతో కూడా తీసుకోవచ్చు. దీనిలో దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో పొందవచ్చు.

## రూ 76 25 లక్షల కోట్లు

**ముంబై-నవభూమి:** ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) బ్యాలెన్స్ షీట్ (ఆస్తి-అప్పుల పట్టిక) వార్షిక ప్రాతిపదికన 8.20 శాతం వృద్ధితో రూ.76.25 లక్షల కోట్లకు పెరిగింది. విదేశీ మారక (ఫారెక్స్) లావాదేవీల ద్వారా లాభాలు 33 శాతం పెరగడం ఇందుకు దోహదపడిందని, దీంతో కేంద్రా నికి ఈసారి రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ అందించగలిగినట్లు గురువారం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్‌బీఐ పేర్కొంది.2023-24 ఆర్థిక సంవత్సరం చివరినాటికి రూ.70,47,703.21 కోట్లుగా ఉన్న బ్యాలెన్స్ షీట్.. 2024-25 చివరినాటికి రూ.5,77,718.72 కోట్ల (8.20 శాతం) పెరుగుదలతో రూ.76.25,421.93 కోట్లకు చేరుకుంది.గత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ ఆదాయం 22.77 శాతం వృద్ధి చెందగా.. వ్యయాలు 7.76 శాతం పెరిగాయి. మిగులు నిధులు వార్షిక ప్రాతిపదికన 27.37 శాతం పెరిగి రూ.2,68,590.07 కోట్లుగా నమోదయ్యాయి. ఈ మిగులు నిధులనే ఆర్‌బీఐ డివిడెండ్ రూపంలో కేంద్రానికి బదిలీ చేస్తుంది.గోల్డ్ (52.09 శాతం), దేశీయ పెట్టుబడులు (14.32 శాతం), విదేశీ పెట్టుబడుల (1.70 శాతం) పెరుగుదల ఆర్‌బీఐ బ్యాలెన్స్‌షీట్‌లో ఆస్తుల వృద్ధికి తోడ్పడింది.గత ఆర్థిక సంవత్సరంలో ఫారెక్స్ లావాదేవీల ద్వారా లాభాలు వార్షిక ప్రాతిపదికన 33 శాతం పెరిగి రూ.1.11 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

**చలామణిలో ఉన్న కరెన్సీలో**

**రూ.500 నోట్లదే 86% వాటా**

గత ఆర్థిక సంవత్సరం మార్కెట్లో చలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువ 6 శాతం, కరెన్సీ నోట్లు 5.6 శాతం పెరిగాయి. నాణేల విలువ 9.6 శాతం, వాటి సంఖ్య 3.6 శాతం పెరిగాయి. చలామణిలో ఉన్న ఈ-రూపీ విలువ 334 శాతం వృద్ధి చెందింది. కాగా, చలామణిలో ఉన్న కరెన్సీలో రూ.500 నోట్ల వాటా విలువ 86 శాతంగా ఉంది. నోట్ల సంఖ్య 40.9 శాతంగా ఉన్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఆ తర్వాత రూ.10 నోట్ల వాటా 16.4 శాతంగా ఉంది. చలామణిలో ఉన్న రూ.10, 20, 50 నోట్ల మొత్తం వాటా 31.7 శాతమని నివేదిక తెలిపింది. రూ.2000 నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే నెలలో ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఈ మార్చి 31 నాటికి 98.2 శాతానికి సమానమైన రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది.

కరెన్సీ ముద్రణ ఖర్చులు 25% పెరిగాయ్..

గత ఆర్థిక సంవత్సరం కరెన్సీ నోట్ల ముద్రణ ఖర్చు వార్షిక ప్రాతిపదికన 25 శాతం పెరిగి రూ.6,372.8 కోట్లకు చేరింది. బ్యాంకింగ్ నోట్ల ముద్రణ పెంచాల్సి రావడం ఇందుకు కారణమైంది. 2023-24లో ఈ వ్యయం రూ.5,101.4 కోట్లుగా నమోదైంది.

**చలామణిలో రూ.1,000 కోట్ల ఈ-రూపీ**

ఈ మార్చి 31 నాటికి చలామణిలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) లేదా ఈ-రూపీ మొత్తం విలువ రూ.1,016 కోట్లకు చేరింది. 2023-24 చివరినాటికి నమోదైన రూ.234 కోట్లతో పోలిస్తే ఈ-రూపీ చలామణి 334 శాతం పెరిగింది. ఈ-రూపీ ద్వారా విదేశీ చెల్లింపులు జరిపే సదుపాయాన్ని సైతం అందుబాటులోకి తేవాలనుకుంటున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఎప్పటిలోగా ఇది ప్రారంభమవుతుందన్న విషయంలో మాత్రం స్పష్టతనివ్వలేదు. ఆర్‌బీఐ 2022 నవంబరులో తొలిసారిగా సీబీడీసీని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం చలామణిలో ఉన్న ఈ-రూపీలో రూ.857 కోట్లు రూ.500 డినామినేషన్‌వే. రూ.200 డినామినేషన్ ఈ-రూపీ రూ.91 కోట్లు, రూ.100 డినామినేషనలో రూ.38 కోట్లు చలామణిలో ఉన్నాయి.

**చిరిగిన నోట్లతో బోర్డుల తయారీ**

బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చిన చిరిగిన కరెన్సీ నోట్లను ముక్కలు చేసి వాటిని పార్టికల్ బోర్డుల తయారీలో ఉపయోగించనున్నట్లు, ఇందుకోసం బోర్డు తయారీదారులను ఎంపికచేసే ప్రక్రియను ప్రారంభించినట్లు ఆర్‌బీఐ తెలిపింది.

దేశంలో ఏటా చిరిగిన బ్యాంక్ నోట్లు లేదా కుదించిన కాగితపు దిమ్మెల బరువు దాదాపు 15,000 టన్నుల స్థాయిలో ఉంటుందని, దాన్ని పారవేయకుండా పర్యావరణహిత పునర్వినియోగంపై దృష్టిసారించినట్లు ఆర్‌బీఐ రిపోర్టు పేర్కొంది.

# గోల్డ్ లోన్లపై ఆర్బీఐ కొత్త రూల్స్



**ముంబై-నవభూమి:** బంగారంపై రుణాలు తీసుకునే వారికి శుభవార్త. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రతిపాదించిన గోల్డ్ లోన్ మార్గదర్శకాలపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కీలక జోక్యం చేసుకుంది. రూ. 2 లక్షల వరకు రుణాలు తీసుకునే చిన్న రుణగ్రహీతలను ఈ కొత్త నిబంధనల నుంచి మినహాయించాలని ఆర్‌బీఐకి సూచించింది. ఈ ప్రకటన బంగారం తాకట్టు పెట్టుకొని రుణాలు మంజూరు చేసే కంపెనీల షేర్లను ఒక్కసారిగా పరుగులు పెట్టించింది. ఈ ఏడాది ఏప్రిల్ 9న ఆర్‌బీఐ.. పసిడి రుణాలపై కొన్ని ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసింది. అందులో, పసిడిని తనఖా పెట్టుకొని ఇచ్చే రుణ విలువ, ఆ పసిడి విలువలో 75 శాతం కంటే అధికంగా ఉండరాదని పేర్కొంది. అంటే, రూ. లక్ష విలువైన బంగారానికి రూ. 75 వేల కంటే ఎక్కువ రుణం ఇవ్వకూడదని ఆర్‌బీఐ సూచించింది.అయితే, ఈ నిబంధన వల్ల చిన్న, సన్నకారు రైతులకు రుణాలు లభించడం కష్టమవుతుందంటూ తమిళనాడులోని రాజకీయ పార్టీలు ఇంకా రైతు సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్.. స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు.ఈ నేపథ్యంలో, ఆర్థిక సేవల విభాగం (%ణఖీూ%) ఆర్‌బీఐ జారీ చేసిన ముసాయిదాను నిశితంగా పరిశీలించింది. చిన్న బంగారు రుణగ్రహీతల అవసరాలపై ప్రభావం పడకుండా కొత్త మార్గదర్శకాలు ఉండాలని ఆర్‌బీఐకి స్పష్టంగా సూచించింది. ఇందులో భాగంగానే రూ. 2 లక్షల వరకు రుణాలు తీసుకునేవారికి ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలిపింది.

అంతేకాకుండా, కొత్త మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో అమలుచేసేందుకు సమయం పడుతుంది కాబట్టి, 2026 జనవరి 1 నుంచి కొత్త నిబంధనలు అమలుచేయాలని కూడా ఆర్థికశాఖ ఆర్‌బీఐకి సిఫార్సు చేసింది. ఇది కంపెనీలకు, రుణగ్రహీతలకు తగిన సన్నద్ధతకు సమయం ఇస్తుంది.

గోల్డ్ లోన్ కంపెనీల షేర్ల జంప్..

ఆర్థిక శాఖ నుంచి ఈ సానుకూల ప్రకటన వెలువడిన వెంటనే, బంగారంపై రుణాలు మంజూరు చేసే కంపెనీల షేర్లు ఒక్కసారిగా దూసుకుపోయాయి.

ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 8.6 శాతం లాభపడి %చీూఖు% లో రూ.2,243 వద్ద గరిష్ఠాన్ని తాకాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టు పెట్టుకొని ఇచ్చేవే కావడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం.


మణప్పురం ఫైనాన్స్ షేర్లు కూడా 4 శాతం పెరిగాయి. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ షేర్లు కూడా 2 శాతం పెరిగాయి. ఈ పరిణామం గోల్డ్ లోన్ కంపెనీలకు పెద్ద ఊరటనిచ్చింది. చిన్న రుణగ్రహీతలకు మినహాయింపు లభించడంతో, ఈ కంపెనీలకు వ్యాపారం సాఫీగా సాగే అవకాశం ఏర్పడింది. ఇది బ్యాంకింగ్ ఇంకా ఆర్థిక రంగంలో ఒక ముఖ్యమైన పరిణామంగా

## శక్తితో నిండిన, ఐకానిక్ ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్

**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గోల్ఫ్ GTI ధరను ఫోక్స్‌వ్యాగన్ నేడు ప్రకటించింది. ఐకానిక్ హాట్ హ్యాచ్ గణనీయమైన డిమాండ్‌ను వినియోగదారుల నుంచి అందుకుంది. విడుదలకు ముందే ఎక్కువ మంది బుక్ చేసుకుని కొనుగోలుకు ముందుకు వచ్చారు. బ్రాండ్ భారతదేశంలో తాజా Mk 8.5 గోల్ఫ్ GTIని రూ.52.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్‌బీ పరిచయ ధర) విడుదల చేసింది.దీని గురించి ఫోక్స్‌వ్యాగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ మాట్లాడుతూ, "గోల్ఫ్ GTIని భారతదేశానికి తీసుకురావడం కేవలం ఒక ఉత్పత్తి విడుదల కన్నా ఎక్కువ- ఇది ఒక వారసత్వం పొడిగింపు. భారతీయ వినియోగదారులు వారసత్వం, డిజైన్, సాంకేతికతను కూడా విలువైన పనితీరు ప్రేమికులుగా మార్పు చెందారు. ఇప్పుడు GTI వాటన్నింటినీ ఫోక్స్‌వ్యాగన్ స్ఫూర్తిని సూచించే- ఆవిష్కరణ, డ్రైవింగ్ ఆనందం, డైనమిక్ పనితీరు మరియు స్పోర్టినెస్‌ల ఒక లెజెండరీ ప్యాకేజీలో తీసుకువస్తుంది" అని వివరించారు.ఒక కొత్త అధ్యాయం ప్రారంభ మవుతుందిగోల్ఫ్ GTI Mk 8.5 విడుదలతో, ఫోక్స్‌వ్యాగన్ ఇప్పుడు తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలి యోను విస్తరించింది. ఇది ప్రపంచ స్థాయి వాహ నాలను భారతీయ వినియోగదారులకు అందిం చడానికి తన నిబద్ధతను పునరుద్ఘా టిస్తుంది. బ్రాండ్ అభిమానులు, వినియోగదారుల కోసం గోల్ఫ్ GTIని పరిచయం చేస్తున్నందుకు ఫోక్స్‌వ్యాగన్ ఇండియా గర్విస్తోంది.గోల్ఫ్ GTI: భారతీయ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రపంచ ఐకాన్ప్రపంచవ్యాప్తంగా 37 మిలియన్లకు పైగా ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ అమ్మకాలతో, భారతదేశంలో గోల్ఫ్ GTIని విడుదల చేయడం ఒక ఉత్పత్తి ప్రకటన కంటే చాలా ఎక్కువ- ఇది భారతదేశానికి వచ్చిన ఆటోమోటివ్ ఐకాన్‌కు ఒక వేడుక. గోల్ఫ్ కుటుంబం అత్యంత స్పోర్టి వ్యక్తీకరణగా GTI చాలా కాలంగా ఉంది. ఇది బోల్డ్ డిజైన్, స్వచ్ఛమైన డ్రైవింగ్ ఆనందం, డైనమిక్ పనితీరు, స్పోర్టినెస్‌ను మిళితం చేసే హాట్ హ్యాచ్‌బ్యాక్.ఇప్పుడు, భారతీయ ఔత్సాహికులు చివరకు ఈ వారసత్వాన్ని ప్రత్యక్షంగా ఆస్వాదించవచ్చు.ఐదు దశాబ్దాలుగా, ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తరతరాలుగా డ్రైవర్లను అనుసంధానించిన కారు. ఐకానిక్ గోల్ఫ్ GTI వచ్చే ఏడాది 50వ వార్షికోత్సవాన్ని సమీపిస్తున్న తరుణంలో, ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ GTI 8.5ని భారతీయ వినియోగదారులకు గర్వంగా పరిచయం చేస్తోంది. ఇది భారతదేశంలో బ్రాండ్ ప్రయాణంలో ఒక అద్భుతమైన మైలురాయిని సూచిస్తుంది.పవర్ కచ్చితత్వాన్ని కలుస్తుంది: తాజా గోల్ఫ్ GTI వీని 8.5%కొత్త గోల్ఫ్ GTI 8.5 స్వచ్ఛమైన డ్రైవింగ్ ఆనందం కోసం రూపుదిద్దుకుంది. ఇది 2.0GTI టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడిన GTI 265 PS పవర్ మరియు 370Nm టార్క్‌ను అందిస్తుంది. కేవలం 5.9 సెకన్లలో 0 నుండి 100 కిమీ/గం వేగాన్ని పెంచుతుంది. రేజర్-షార్ప్ హ్యాండ్లింగ్ మరియు డైనమిక్ స్టైలింగ్‌తో జతచేయబడిన GTI స్టైల్ మరియు హార్స్‌పవర్ పరిపూర్ణ మిశ్రమాన్ని అందిస్తుంది.

## బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు..

### బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు



**ముంబై-నవభూమి:** బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ.12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 2023-24లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి. ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది.

బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది.

**25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు**

కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ.6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ.5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్లు సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ.500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ.10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యులేషన్‌లో రూ.10, రూ.20, రూ.50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి.

**బ్యాలెన్స్ షీట్ పెరుగుదల**

రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి.

**పసిడి నిల్వలు హైజంప్**

రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ.4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ.2,74,714.27 కోట్లుగా ఉన్నది.

ఆర్బీఐ నివేదికలో కీలక అంశాలు..

ముక్కలు చేసిన నోట్లతో కణ బోర్డులను తయారు చేస్తున్నారు.

డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది రూ.234 కోట్లుగా ఉన్నాయి.

ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ రిజర్వులు ఉన్నాయి. అంతక్రితం ఏడాది 822.10 మెట్రిక్ టన్నులు ఉన్నాయి.

311.38 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి ఆస్తులు కలిగివుండగా, మిగతా 568.20 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్నది.

గడిచిన ఆర్థిక సంవత్సరంలో అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల విలువైన పసిడిని కొనుగోలు చేసింది.

# కుప్పకూలిన ఓలా షేర్లు



**ముంబై-నవభూమి:**దేశీయ దిగ్గజ ఎలక్ట్రిక్ టూ-వీలర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు కుప్పకూలాయి. భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇవాళ్టి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతం మేర పతనమయ్యాయి. కంపెనీ తాజాగా ప్రకటించిన నాలుగో త్రైమాసిక ఫలితాల్లో నష్టం రెండింతలు అయినట్లు చేసిన ఒక్క ప్రకటన మదుపరుల సెంటిమెంటును దెబ్బతీసిందని చెప్పవచ్చు. దీంతో మార్కెట్ ప్రారంభమైన కొద్ది సేపటికే పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగారు. దీంతో ఓలా షేర్లు ఒక్కసారిగా పడిపోయాయి. అయితే, ఆ తర్వాత కాస్త కోలుకున్నా నష్టాల్లోనే ట్రేడవుతున్నాయి. ఈ వార్త రాసే సమయానికి 5.80 శాతం నష్టంతో రూ. 50.10 వద్ద ట్రేడవుతోంది.గత ఆర్థిక సంవత్సరం 2024- 25లో మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ భారీ నష్టాన్ని చవిచూసింది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం కూడా భారీగా తగ్గింది. 62 శాతం క్షీణించి రూ. 611 కోట్లుగా నమోదు చేసింది. వాహన విక్రయాలు సైతం భారీగా పడిపోవడం మదుపరులను అమ్మకాల వైపు నడిపించింది. 2023- 24 ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికంలో 1.15 లక్షల యూనిట్ల 'టూ వీలర్లు అమ్మకాలు జరపగా గత ఏడాది కేవలం 51,375 టూ- వీలర్లు మాత్రమే విక్రయించినట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో ఓలా షేర్లు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి.పునరుత్పాదక ఇంధన రంగంలో సేవలందిస్తున్న ప్రముఖ కంపెనీ సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ (%ూబఓశ్రీశీఅ జుఅవతీస్త్రవ ూ్‌స%) షేర్లు ఇవాళ్టి స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో పరుగులు పెడుతున్నాయి. భారీ లాభాల్లో ట్రేడవుతున్నాయి. మార్చి 31తో ముగిసిన నాలుగో త్రైమాసికానికి గానూ మెరుగైన ఆర్థిక ఫలితాలను కంపెనీ ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన రూ. 1,181 కోట్ల నికర లాభాన్ని చూపించింది. 2023- 24 నాలుగో త్రైమాసికంలో రూ. 254 కోట్లతో పోలిస్తే ఇది 5 రెట్లు పెరగడం గమనార్హం. ఇదే సమయంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ. 2,207.43 కోట్ల నుంచి రూ. 3,835.19 కోట్లకు పెరిగింది. క్యూ4 ఫలితాలు ఇచ్చిన జోష్‌తోనే సుజ్లాన్ షేర్లు పరుగులు పెడుతున్నట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వార్త రాసే సమయానికి ఈ కంపెనీ స్టాక్ 10 శాతం లాభం రూ. 71 వద్ద ట్రేడవుతోంది. మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# దుమ్మురేపుతున్న రూపాయి షేరు



**ముంబై-నవభూమి:** స్టాక్ మార్కెట్లో ఒడుదొడుకులు సహజం. ఎప్పుడు ఏ స్టాక్ పెరుగుతుందో, ఎప్పుడు ఏది తగ్గుతుందో ఊహించడం కష్టం. కానీ, కొన్నిసార్లు అంచనాలకు మించి లాభాలు ఇచ్చి మదుపర్లను ఆశ్చర్యపరుస్తాయి. అలాంటి ఒక అద్భుతమే ఇప్పుడు జరిగింది. కేవలం రూపాయి లోపు ధర ఉన్న ఒక పెన్నీ స్టాక్, శుక్రవారం (మే 30, 2025) ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఏకంగా 19 శాతం దూసుకెళ్లి అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. ఈ అసాధారణ వృద్ధికి కారణం, ఆ కంపెనీ ప్రకటించిన అద్భుతమైన మార్చి త్రైమాసిక ( %ు 4 ఖీ % 2 5 ) ఫలితాలే. ఐఎఫ్ఎల్ ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర గత సంవత్సరంలో 52 శాతం పడిపోయి నప్పటికీ, ఈ మే నెలలో మాత్రం ఏకంగా 40 శాతం లాభపడింది.ఇక శుక్రవారం ట్రేడింగ్‌లో అద్భుతమే జరిగింది. ఏకంగా 19 శాతానికిపైగా దూసుకెళ్లి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. కిందటి సెషన్‌లో రూ. 0.83 వద్ద ముగిసిన ఈ స్టాక్ ధర 19.28 శాతం పెరిగి రూ. 0.99 వద్ద అప్పర్ సర్క్యూట్‌లో లాకైంది. అంతకుముందు సెషన్‌లో (మే 29) కూడా ఈ స్టాక్ 5 శాతం పెరిగింది.మే 28న మార్కెట్ ముగిసిన తర్వాత, %×ఖీ% ఎంటర్‌ప్రైజెస్ 2024-25 ఆర్థిక సంవత్సరం ఆఖరి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించింది. ఈ క్రమంలోనే ఏకీకృత నికర లాభం రూ. 3.04 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ. 67.87 లక్షల నష్టం వచ్చిన చోట ఈ లాభం నమోదు కావడం విశేషం. ఈ సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం కూడా ఎన్నో రెట్లు పెరిగి రూ. 72.13 కోట్లకు చేరింది. %ు4 ఖీ%24లో ఇది కేవలం రూ. 1.98 కోట్లు మాత్రమే కావడం గమనార్హం.మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి (%ఖీ%25), కంపెనీ కార్యకలాపాల ద్వారా రూ. 120.60 కోట్ల ఆదాయాన్ని సాధించింది. అంతకుముందు కేవలం రూ. 8.24 కోట్లుగానే ఉంది. నికర లాభం కూడా ఆర్థిక సంవత్సరంలో రూ. 2.99 కోట్లకు పెరిగింది. ఇంతలో, కంపెనీ తన విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చుకోవడానికి జూన్ 2024లో రైట్స్ ఇష్యూ ద్వారా రూ. 49.53 కోట్లు విజయవంతంగా సమీకరించినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే ఇవాళ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఈ షేరు దూసుకెళ్లింది.బలమైన ఆర్థిక ఫలితాలు, ముఖ్యంగా లాభంలోకి మారడం, ఆదాయంలో భారీ వృద్ధి, ఇంకా విజయవంతమైన నిధుల సమీకరణ వంటి సానుకూల పరిణామాలు %×ఖీ% ఎంటర్‌ప్రైజెస్ షేరు ధర దూసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. స్టాక్ మార్కెట్లో ఇలాంటి ఆకస్మిక లాభాలు అరుదుగా ఉన్నప్పటికీ, సరైన కంపెనీని ఎంచుకుంటే భారీ లాభాలు పొందే అవకాశం ఉంటుందని ఇది రుజువు చేస్తుంది. నిపుణులు కూడా ఇదే చెబుతున్నారు.

# ఇంకా 28 రోజులే.. 'కన్నప్ప'పై మంచు విష్ణు స్పెషల్ పోస్ట్



టాలీవుడ్ డైనమిక్ స్టార్ మంచు విష్ణు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న చిత్రం 'కన్నప్ప' ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఇదివరకే విడుదలైన పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి.

తాజాగా, మేకర్స్ ఈ చిత్రం నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శివుడి పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ అద్భుతమైన లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. "జూన్ 27న 'కన్నప్ప' మీ ముందుకు వస్తోంది. ఇంకా కేవలం 28 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి" అంటూ మంచు విష్ణు ఈ పోస్టర్‌ను తన 'ఎక్స్' ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు. కన్నప్ప ప్రేక్షకుల ముందుకు రావడానికి ఇంకా 28 రోజులు మాత్రమే మిగిలిఉంది. నేడు చెన్నై వీధుల్లో కన్నప్ప గర్జించనున్నాడు. తమిళ మీడియా ముందు ఇప్పటివరకు చూడని అన్‌సీన్ ఫుటేజ్‌ని ప్రదర్శించనున్నాం. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం అంటూ విష్ణు రాసుకొచ్చాడు. బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. అంతేకాకుండా, మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారాగణం ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కన్నప్ప' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన హార్డ్ డిస్క్ మిస్ అయినట్లు చిత్రబృందం ఆరోపించిన

నవచిత్ర





## దీపిక పదుకొనే నికర ఆస్తి విలువ?

భారతదేశంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా దీపిక చిద్విలాసానికి లోటేమీ లేదు. ఆస్తి ఐశ్వర్యంలో దేశంలో టాప్ 10 కథానాయికల జాబితాలో దీపిక పేరు ఉంది. ముంబైలో అత్యంత భారీ భవనం, ఖరీదైన ఏరియాల్లో అపార్ట్ మెంట్లు, లగ్జరీ కార్లు, మెట్రో నగరాల్లో సొంత స్థలాలు, కమర్షియల్ స్పేసెస్ సహా అనేక విలాసవంతమైన ఆస్తులు ఉన్నాయి. 2022లో ఒక బ్రాండ్‌ను కూడా ప్రారంభించి ఎంటర్ ప్రెన్యూర్ గా మారింది. ఈ వ్యాపారం ఫుల్ స్వింగ్‌లో ఉంది. ఒక్కో సినిమాకి 15-20 కోట్ల మధ్య పారితోషికం అందుకుంటున్న దీపిక పదుకొనే, ఇటీవలే ప్రభాస్- సందీప్ వంగాల స్పిరిట్ సినిమా నుంచి తప్పు కోవాల్సి వచ్చింది. దర్శకుడితో విభే ధాల గురించి తెలిసినదే. ఇదిలా ఉంటే, పరిశ్రమ అగ్ర కథానాయిక దీపికా పదుకొనే నికర ఆస్తుల విలువ ఎంత ఉంటుంది? అంటూ అభిమానులు ఆరాలు తీస్తున్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. దీపిక నికర ఆస్తి రూ. 500 కోట్లుగా ఉందని సమాచారం. వెటరన్ నటి జూహి చావ్లా రూ. 4,600 కోట్లు, ఐశ్వర్య రాయ్ బచ్చన్ రూ. 900 కోట్లు, ప్రియాంక చోప్రా రూ. 650 కోట్లు, కరీనా కపూర్ ఖాన్ రూ. 550 కోట్లు, అలియా భట్ రూ. 550 కోట్ల ఆస్తులతో మొదటి 5 స్థానాల్లో ఉండగా, భారతదేశంలో ఆస్తి అంతస్తుల్లో ఆరో కథానాయికగా దీపిక పేరు వినిపిస్తోంది. దీపికా పదుకొనే ఆదాయ వనరుల వివరాల్లోకి వెళితే.. దీపిక సినిమాలతో సంపాదించడమే గాక, బ్రాండ్లతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ కూడా భారీగా ఆర్జిస్తోంది. లూయిస్ విట్టన్, లెవీస్, జియో, పెప్సి, అడిడాస్, యాక్సిస్ బ్యాంక్, ఒప్పో, విస్తారా, చోపార్డ్ వంటి బ్రాండ్‌లను ఎండార్స్ చేస్తోంది. దీపిక తన వ్యాపార భాగస్వామి జిగర్ షాతో కలిసి 2022లో పేరుతో సొంత వ్యాపార బ్రాండ్ ని ప్రారంభించింది. రుణం తీర్చుకోవడానికే థగ్ లైఫ్ చేశా దీపిక ఇటీవల తన భర్త రణ్ వీర్ తో కలిసి బాంద్రాలో డ్రీమ్ హౌస్ ని నిర్మించుకుంది. ఈ ఇంటి కోసం రూ.119 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం.

## నయన్ పిల్లలు ఎంత అయ్యారో చూడండి



లేడీ సూపర్ స్టార్ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా ఫ్యామిలీకి అంతకు మించి సమయం కేటాయిస్తూ ఉంటుంది అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దర్శకుడు విఘ్నేష్ శివన్‌ను వివాహం చేసుకున్న నయనతార ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఇద్దరు బాబులకు ఉయిర్ రుద్రోనిల్ ఎన్. శివన్, ఉలాగ్ దైవాగ్ ఎన్. శివన్ అని పేరు పెట్టింది. పిల్లల ఫేస్‌లను మొదట రివీల్ చేయని నయనతార దంపతులు ఈ మధ్య కాలంలో రెగ్యులర్‌గా వారి ఫోటోలను షేర్ చేస్తూ ఉన్నారు. ఇద్దరు పిల్లలు కూడా చాలా ముద్దుగా ఉంటారు, ఇద్దరు బుడి బుడి అడుగులు వేస్తూ నడుస్తున్న ఫోటోలు, వీడియోలను నయనతార గతంలో షేర్ చేసిన విషయం తెల్సిందే. తాజాగా నయనతార ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేసింది. నయనతార గతంలో మాదిరిగానే స్టైలిష్ లుక్‌లో కనిపిస్తు ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. భర్త విఘ్నేష్ శివన్‌తో ఉన్న రొమాంటిక్ ఫోటోలను మాత్రమే కాకుండా ఇద్దరు కొడుకులతో ఉన్న ఫోటోలను కూడా నయనతార షేర్ చేసింది. ప్రస్తుతం సమ్మర్ హాలీడే ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తున్న నయనతార ఫ్యామిలీ సరదాగా తీసుకున్న ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సోషల్ మీడియాలో నయనతార ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. ఆమె ఈసారి తన కొడుకుల ఫోటోలు షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. %కాశ్రీంశీ =ము౦% - అన్నదమ్ములిద్దరు ఒకేసారి పాన్ ఇండియా! నయన్, విఘ్నేష్ శివన్ దంపతుల కొడుకులు అయిన ఉయిర్, ఉలాగ్ లు చూస్తూ ఉండగానే పెద్ద వారు అవుతున్నారు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొన్న మొన్నటి వరకు నయన్, విఘ్నేష్ ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి, ఇటీవలే పెళ్లి చేసుకున్నట్లు అనిపిస్తుంది. ఇంతలోనే పిల్లలు ఇంత పెద్ద వారు కావడం చూస్తూ ఉంటే కాలం ఎంత స్పీడ్‌గా పరిగెడుతుంది కదా అన్నట్లు అనిపిస్తుందని నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్ చూస్తున్నారు. ఉయిర్, ఉలాగ్‌లను చూస్తూ ఉంటే ముందు ముందు వీరు హీరోలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టే అవకాశాలు ఉన్నాయి అనిపిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఇక నయన్ సినిమాల విషయానికి వస్తే ఇటీవలే మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమా షూటింగ్‌కి సైన్ చేసింది. ఆ మధ్య ఒక షెడ్యూల్ కూడా షూటింగ్ జరిగింది. చిరంజీవితో కొన్ని సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసింది. భారీ పారితోషికం అందుకుని నయన్ ఈ సినిమాలో నటిస్తుందని తెలుస్తోంది. మరో వైపు కోలీవుడ్‌లో రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తుంది. త్వరలోనే అవి కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవితో చేస్తున్న సినిమాతో 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. లేడీ సూపర్ స్టార్ నయనతార త్వరలోనే మరో తెలుగు సినిమాకు కమిట్ అయ్యే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## విజయ్ దేవరకొండకు ప్రత్యేక అవార్డు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అవార్డులకు తోడుగా పలువురు సినీ ప్రముఖుల పేరుతోనూ అవార్డులు ఏర్పాటు చేసింది. ఆరుగురు సినీ ఉద్ధండుల పేర్లతో ఏర్పాటు చేసిన ఈ అవార్డులను కూడా గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించగా.. పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డును ప్రముఖ దర్శకుడు మణిరత్నం, బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డును దర్శకుడు సుకుమార్, నాగిరెడ్డి - చక్రపాణి ఫిల్మ్ అవార్డును అట్లూరి పూర్ణచంద్ర రావు, కాంతారావు ఫిల్మ్ అవార్డును విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డును ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ కు జ్యూరీ చైర్మన్ మురళీమోహన్ ప్రకటించారు.

## పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే.. స్పందించిన నటి


టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే ఇటీవల ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.



తాజాగా ఈ వార్తలపై స్పందించింది రాధికా ఆప్టే. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్లు తనకే తెలియదని రాధికా ఆప్టే సరదాగా చెప్పారు. ఇలాంటి ఊహాగానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తాయని, ఈ వార్తల గురించి తనకేమీ తెలియదని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలు చాలా ఫన్నీగా అనిపిస్తాయని వెల్లడించారు. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం.

## జార్జియాలో 'అఖండ 2'.. షూటింగ్ వీడియో

నటసింహం నందమూరి బాల కృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 %-% తాండవం) పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది. బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## అనవసర విషయాలపై ఫోకస్ చేస్తున్నారు



ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా వాడకం బాగా పెరిగిపోయింది. అవసరానికి మించి దాన్ని వినియోగించడంతో ప్రతీదీ డిస్కషన్ కు దారి తీస్తుంది. ఈ కారణంగానే ఎవరేం చేసినా క్షణాల్లో ఆ వార్త నెట్టింట వైరల్ అయిపోతుంది. అందులో సెలబ్రిటీలకు సంబంధించిన విషయమైతే మరీ వేగంగా వైరల్ అవుతూ ఉంటుంది. అందుకే సెలబ్రిటీలు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ సాధారణ మనుషుల్లానే వాళ్లు కూడా కొన్నిసార్లు అనుకోకుండా తప్పులు చేస్తుంటారు. మొన్నామధ్య అవనీత్ కౌర్ ఫ్యాన్ పేజ్ లోని ఓ పోస్ట్ ను స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అనుకోకుండా లైక్ చేయడం సోషల్ మీడియాలో ఎంత పెద్ద చర్చనీయాంశమైందో తెలిసిందే. దానిపై కోహ్లీ క్లారిటీ ఇచ్చినప్పటికీ నెటిజన్లు మాత్రం దాన్ని మర్చిపోలేదు. విరాట్ పొరపాటున ఓ పోస్ట్ కు లైక్ చేయడం వల్ల అవనీత్ కు ఏకంగా 2 మిలియన్ల మంది ఫాలోవర్లు పెరిగారు. ఈ లైక్ విషయంపై విరాట్ కోహ్లీ రెస్పాండ్ అయి, తాను తన ఇన్‌స్టా ఫీడ్ ను క్లియర్ చేస్తున్న టైమ్ లో పొరపాటున లైక్ బటన్ నొక్కుకుపోయి ఆ పోస్ట్ లైక్ చేశానని, దాని వెనుక ఎలాంటి ఉద్దేశం లేదని, అనవసరంగా లేనిపోనివి సృష్టించొద్దని ఆయన కోరినప్పటికీ కోహ్లీ లైక్ తర్వాత ఆమెకు ఫాలోవర్లతో పాటూ, ప్రమోషన్ల ఛాన్సులు కూడా ఎక్కువయ్యాయని బాలీవుడ్ లో వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. రుణం తీర్చుకోవడానికే థగ్ లైఫ్ చేశా తాజాగా ఈ విషయంపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ఓ పాడ్‌కాస్ట్ లో మాట్లాడింది. సోషల్ మీడియా వాడకం బాగా ఎక్కువైపోయి, ప్రజలు అనవసర విషయాలపై ఫోకస్ చేస్తున్నారని రకుల్ ఆవేదన వ్యక్తం చేసింది. అవనీత్ పోస్ట్ ను విరాట్ పొరపాటున లైక్ చేయడంతో ఆమెకు 2 మిలియన్ల ఫాలోవర్ల పెరగడం విచిత్రంగా ఉందని, ఇదంతా చూస్తుంటే తనకు చాలా బాధేస్తుందని, మనం ఇంత ఖాళీగా ఉన్నామా అనిపిస్తుందని రకుల్ చెప్పింది. అక్కడ ఫ్యాన్స్ కోపంతో ఊగిపోయారు విరాట్ నిజంగానే ఆ పోస్ట్ ను లైక్ చేశాడా లేదా పొరపాటున అలా జరిగిందా అనే విషయాన్ని కూడా ఎవరూ ఆలోచించలేదని, ఒక్కోసారి మనం ఇన్‌స్టాలో పొరపాటున మన ఫ్రెండ్స్ ను కూడా అన్‌ఫాలో చేస్తుంటాం. అలాంటి పొరపాటే విరాట్ విషయంలో జరిగి ఉండొచ్చనే ఆలోచన కూడా ఈ రోజుల్లో ఎవరూ చేయలేకపోతున్నారు.

## సుయాష్ స్టన్నింగ్ డెలివరీ.. గూగ్లీ దెబ్బకు గుడ్లు తేలేశాడు!



క్వాలిఫయర్-2 మ్యాచ్.. అదీ పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలిచిన జట్ల మధ్య అంటే బోలెడు అంచనాలు ఉంటాయి. నువ్వానేనా అంటూ ఆఖరు వరకు ఉత్కంఠగా సాగుతుందని అనుకుంటాం. కానీ ఆర్సీబీ-పంజాబ్ కింగ్స్ మ్యాచ్ దీనికి రివర్స్‌లో జరుగుతోంది. అయ్యర్ సేనకు చెమటలు పట్టిస్తున్నారు బెంగళూరు బౌలర్లు. నిప్పులు చెరిగే బంతులతో ఆతిథ్య జట్టు బ్యాటర్లతో ఆటాడుకుంటున్నారు. తొలి ఓవర్ నుంచే కోహ్లీ టీమ్ ఆధిపత్యం చెలాయిస్తోంది. వికెట్ల మీద వికెట్లు తీస్తూ అసలు పోటీనే లేకుండా చేస్తోంది. బెంగళూరు బౌలర్ల ధాటికి 78 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడింది పంజాబ్. అయితే ఇన్ని వికెట్లలో సుయాష్ శర్మ చేసిన ఓ డిస్మిసల్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. లెగ్ స్పిన్నర్ సుయాష్ శర్మ చెలరేగి బౌలింగ్ చేస్తున్నాడు. ఇప్పటికే 2.4 ఓవర్లలో 3 వికెట్లు తీసి ఊపు మీదున్నాడీ ఆర్సీబీ స్టార్. అతడు తీసిన వికెట్లలో శశాంక్ సింగ్‌ను ఔట్ చేసిన విధానం మాత్రం హైలైట్ అనే చెప్పాలి. 50 పరుగులకు 5 వికెట్లు పడిపోయిన దశలో బ్యాటింగ్‌కు దిగిన శశాంక్ 5 బంతుల్లో 3 పరుగులు చేశాడు. ఒకవైపు వికెట్లు పడుతుండటం, మరోవైపు పరుగులు రాకపోవడంతో అతడు హిట్టింగ్‌కు దిగాలని భావించాడు. పేసర్లు జోష్‌లో ఉండటంతో స్పిన్నర్లను అటాక్ చేయాలని అనుకున్నాడు. ఈ తరుణంలో బౌలింగ్‌కు దిగాడు సుయాష్. అతడి బౌలింగ్‌లో గూగ్లీని హిట్ చేయబోయి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు శశాంక్. పిచ్ మీద పడిన బంతి ఒక్కసారిగా లోపలకు టర్న్ అయి రావడంతో లైన్ మిస్ అయ్యాడు శశాంక్. అతడి బ్యాట్‌ను ఛేదించుకొని వెళ్లిన బంతి స్టంప్స్‌ను చెల్లాచెదురు చేసింది.

## జ్యోతికి స్వర్ణం



గుమి (కొరియా): ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో మూడో రోజు తెలుగమ్మాయిలు రెండు స్వర్ణాలు సాధించారు. జ్యోతి యర్రాజి మీట్ రికార్డు టైమింగ్‌తో స్వర్ణం నెగ్గగా..రిలేలో కుంజా రజిత పసిడి అందుకుంది. ఇక స్టీపుల్ చేజ్‌లో 36 ఏళ్ల తర్వాత అవినాష్ సబ్లే బంగారు పతకాన్ని అందించాడు. క్రీడలకు మూడో రోజైన గురువారం మూడు స్వర్ణాలు సహా ఆరు పతకాలు సాధించిన భారత్ మొత్తం 14 మెడల్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మహిళల 100 మీ. హర్డిల్స్‌లో డిఫెండింగ్ చాంప్ జ్యోతి 12.96 సెకన్ల టైమింగ్‌తో టాప్‌లో నిలిచింది. ఈ క్రమంలో 2000లో సూ యిపింగ్ (చైనా) 12.99 సెకన్ల రికార్డును జ్యోతి అధిగమించింది. అంతేకాకుండా ఈ ఈవెంట్‌లో స్వర్ణాన్ని నిలబెట్టుకొన్న ఐదో అథ్లెట్‌గా కూడా యర్రాజీ రికార్డులకెక్కింది. తనాక (జపాన్) రజతం, ఉ యన్ని (చైనా) కాంస్యం దక్కించుకొన్నారు. మహిళల 4x400 రిలేలో తెలుగమ్మాయి కుంజా రజితతోపాటు జిస్నా మాథ్యూ, రూపల్ చౌధరి, శుభా వెంకటేశన్‌లతో కూడిన భారత బృందం 3 నిమిషాల 34.18 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం నెగ్గగా.. వియత్నాం రజతం, శ్రీలంక కాంస్యం సాధించాయి. పురుషుల 3000 మీ. స్టీపుల్ చేజ్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన సబ్లే 8 నిమిషాల 20.92 సెకన్ల టైమింగ్‌తో బంగారు పతకం సాధించాడు. పురుషుల 4x400మీ. రిలేలో జై కుమార్, ధరమ్‌వీర్ చౌధరి, మను, విశాల బృందం 3 నిమిషాల 3.67 సెకన్ల టైమింగ్‌తో రజతం దక్కించుకొంది.

నవక్రీడ

## నిష్క్రమించేదెవరో



ముల్లాన్‌పూర్: ఒకదశలో టైటిల్ ఫేవరెట్‌గా కనిపించిన గుజరాత్ టైటాన్స్ లీగ్ దశ చివరకు చేరేసరికి వరుస పరాజయాలతో కొంత డీలా పడింది. మరోవైపు ఆరంభంలో వరుస ఓటములు ఎదురైనా బలంగా పుంజుకొన్న ముంబై ఇండియన్స్ ఆఖరి ప్లేఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకొంది. శుక్రవారం జరిగే ఎలిమినేటర్‌లో గుజరాత్‌తో ముంబై అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు లీగ్ నుంచి నాకౌట్ కానుండగా.. గెలిచిన జట్టు ఆదివారం జరిగే క్వాలిఫయర్-2 ఆడనుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**